http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 14 మార్చి 2026

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## దేశరైతులను ఆదుకోవడానికి కృషి

- కాంగ్రెస్ మాత్రం అసత్య ప్రచారాలకే పరిమితం
- అసోంలో ప్రధాని మోదీ పర్యటన
- పీఎం కిసాన్ నిధులు రిలీజ్
- ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించిన మోదీ

# గ్యాస్ బుకింగ్‌లో అవస్థలు

- సిలిండర్ డెలివరీకి వారంపైగా గడువు!
- ఆన్‌లైన్ బుకింగ్‌లో అవస్థలు
- గ్యాస్ ఏజెన్సీల వద్దకు జనం పరుగులు
- వాణిజ్య సిలిండర్ల కొరతతో కట్టెలకు డిమాండ్
- ఒకటి, రెండు రోజుల్లో సిలిండర్ రావాల్సింది
- ఇప్పుడు వారం రోజుల సమయం



హైదరాబాద్

పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం వల్ల గ్యాస్ కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఇంటి అవసరాల కోసం గ్యాస్ వినియోగదారులకూ ఇబ్బందులు తప్పడం లేదు. దీనికి సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తవని సర్కార్ ప్రకటిస్తూనే ఉంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. పలు ప్రాంతాల్లో సిలిండర్ బుకింగ్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆన్‌లైన్ బుకింగ్ మార్గాలు - మిగతా3లో



## మూసీ ప్రాజెక్టుకు బీజేపీ వ్యతిరేకం కాదు

- పేదలను దెబ్బతీస్తే మాత్రం పోరాటమే: రాంచందర్ రావు
- మూసీ ప్రక్షాళన పేరిట పేదల ఇండ్లు కూలిస్తే సహించేది లేదు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హెచ్చరిక
- మూసీ నది హైదరాబాద్ నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని బీజేపీ కోరుకుంటోంది

హైదరాబాద్

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తమ పార్టీ వైఖరిని స్పష్టం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము మూసీ నది శుద్ధికి లేదా అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలకు కౌంటర్‌గా మాట్లాడిన ఆయన, - మిగతా3లో



## ఈశాన్యంలో బీజేపీతోనే శాంతి

- కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీల దుకాణం
- కాంగ్రెస్‌వి అన్నీ స్వార్థంతో చేసుకున్న ఒప్పందాలే: మోదీ
- రెండు రోజుల అసోం పర్యటనలో ప్రధాని మోదీ
- రూ.4,570 కోట్లు విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం
- మూడు కొత్త రైలు సర్వీసులకు జెండా ఊపిన ప్రధాని

## రాజ్యాంగం ప్రజల గొంతుక

- గాడ్సే, వీర్‌సావర్క్‌ది కాదు
- 'సిద్ధాంతాల విషయంలో కాన్షీరామ్ ఎప్పుడూ రాజీపడలేదు'
- సంవిధాన్ సమ్మేళన్ కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ- కేంద్రంపై విమర్శలు
- అమెరికాలో దాఖలైన న్యాయపరమైన కేసు అదానీపై కాదు, బీజేపీపైనే



# ఆర్టీసీలో సమ్మె సైరన్

- యాజమాన్యానికి నోటీసు ఇచ్చిన జేఏసీ నేతలు
- ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ చేపట్టాలని డిమాండ్
- ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చిన జేఏసీ నేతలు
- ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపుసంఘం ఎన్నికలు జరపాలని డిమాండ్



హైదరాబాద్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. ఆర్టీసీ ఎండీ లేకపోవడంతో ఈడీ వెంకన్నకు నోటీసు పత్రాన్ని అందించారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా మహాలక్ష్మి పథకం కింద ఇచ్చే రూ.350 కోట్లలో ఎటువంటి కోతలు, షరతులు లేకుండా సక్రమంగా విడుదల చేయాలని పేర్కొన్నారు. పెండింగ్ ఉన్న రూ.2,500 కోట్ల పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత - మిగతా3లో



## భయంతో ఎవరూ గ్యాస్ బుక్ చేయొద్దు

- దేశంలో ఎల్‌పీజీ కొరత లేదు: కేంద్రం
- ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్రాలకు 48వేల కిలో లీటర్ల కిరోసిన్
- కమర్షియల్ సిలిండర్ల ప్రాధాన్యతా పంపిణీ బాధ్యత రాష్ట్రాలదే
- వాణిజ్య వినియోగదారులంతా పీఎన్‌జీ కనెక్షన్లు తీసుకోవచ్చు
- భారత చమురు శాఖ కీలక ప్రకటన

# తెలంగాణ జిల్లాలకు మహర్దశ

- ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటి చుట్టూ రింగు రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు
- జిల్లా కేంద్రాల్లోకి భారీ వాహనాలు వెళ్లకుండా నియంత్రించడంతో పాటు సరకు రవాణా వాహనాలు వేగంగా వెళ్లేందుకు రింగు రోడ్లు
- ఇప్పటికే ఆయా జిల్లా కేంద్రాలకు సమీపంలో రోడ్లు ఉంటే వాటిని అనుసంధానించి రింగ్ రోడ్లు ఏర్పాటు
- జాతీయ రహదారులకు రింగు రోడ్లను అనుసంధానించే అంశంపై అధ్యయనం



హైదరాబాద్

తెలంగాణ జిల్లాలకు మహర్దశ పట్టనుంది. ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటి చుట్టూ రింగు రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కేంద్రాల్లోకి భారీ వాహనాలు వెళ్లకుండా నియంత్రించడంతో పాటు సరకు రవాణా వాహనాలు వేగంగా వెళ్లేందుకు రింగు రోడ్లు ఉపయోగపడతాయని చెప్పారు. రోడ్లు భవనాల శాఖ పురోగతిపై సీఎం రేవంత్ సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. - మిగతా3లో

## తప్పనిసరి నెలసరి సెలవులపై పిటిషన్

- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు. జస్టిస్ సూర్యకాంత్ బెంచ్ వ్యాఖ్య
- నెలసరి సెలవులు తప్పనిసరి చేస్తే వారికి ఉద్యోగాలు ఇవ్వరు
- చట్టం చేస్తే తాము పురుషుల కంటే తక్కువ అన్న భావన మహిళల్లో కలిగే అవకాశం
- చట్టం ద్వారా నెలసరి సెలవులను తప్పనిసరి చేయడం వల్ల కలిగే సామాజిక పరిణామాల గురించి ప్రధాన న్యాయమూర్తి ఆందోళన



# రాజ్యాంగం ప్రజల గొంతుక

రాజ్యాంగం ప్రజల గొంతుకని, నాథూరామ్ గాడ్సే, వీర్ సావర్కర్‌లది కాదని లోక్‌సభలో విపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగ సిద్ధాంతాన్ని పాటించరని ఆరోపించారు. ఉత్తర్‌ప్రదేశ్ లఖ్‌నవూలో జరిగిన సంవిధాన్ సమ్మేళన్‌లో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "నిన్న పార్లమెంట్‌లో నేను ఎప్‌స్టీన్ అనే పదాన్ని ఉచ్చరించాను. దేశంలో గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేనందున ఈ సమస్య ఇంధన భద్రతకు సంబంధించినదని చెప్పాను. దేశ ఇంధన భద్రతలో మోదీ రాజీపడ్డారు. ఇంధన భద్రతలో ఎందుకు రాజీ పడ్డారు? అని కేంద్రాన్ని ప్రశ్నించాను. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిగా హర్దీప్‌సింగ్ పూరీని నియమించారు. ఇది అమెరికాతో పడిన మొదటి రాజీ. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో పూరీ పేరు ఉంది. ఆయన ఎప్‌స్టీన్‌కు ఫ్రెండ్" అని రాహుల్ పేర్కొన్నారు.

అమెరికా కోసం మోదీ పనిచేస్తున్నారు : రాహుల్

ప్రధాని నరేంద్ర మోదీ ఎప్‌స్టీన్, గౌతమ్ అదానీతో రాజీ పడడం వల్ల అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భారత్ ప్రయోజనం పొందలేకపోయిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. నరేంద్ర మోదీ ఇకపై భారతదేశ ప్రధాని కాదని, ఆయన అమెరికా కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. తాను నిన్న (గురువారం) పార్లమెంట్‌లో నిజాలు మాట్లాడుతుంటే, మోదీ లోక్‌సభ నుంచి వెళ్లిపోయారని అన్నారు. "కాంగ్రెస్ పేదల పార్టీగా మారింది. అదే సమయంలో బీజేపీ మాత్రం ధనవంతుల పార్టీగా మారింది. బీజేపీ, మోదీ దేశ సంపద మొత్తాన్ని అదానీ చేతుల్లో పెట్టేశారు. అమెరికాలో దాఖలైన న్యాయపరమైన



కేసు అదానీపై కాదు, బీజేపీపైనే. దీన్ని ఆసరాగా చేసుకుని వాణిజ్య ఒప్పందంపై అమెరికా భారత్‌పై ఒత్తిడి తెచ్చింది. ఫలితంగా మోదీ ఇప్పుడు అమెరికా కనుసన్నల్లో పనిచేస్తున్నారు. పార్లమెంటు నుంచి హఠాత్తుగా బయటకు వెళ్లి, మరెవరినీ సంప్రదించకుండానే కేవలం ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడి మోదీ ట్రేడ్ డీల్‌ను ఖరారు చేశారు" అని రాహుల్ విమర్శించారు. "దేశం పురోగతి సాధిస్తుంటే అందులో పేదలు వారి నేపథ్యంతో సంబంధం లేకుండా ఉండాలి. దేశంలోని 500 అతిపెద్ద కంపెనీల జాబితాను రూపొందించండి. అందులో సీఈఓలు, పెద్ద పెద్ద స్థాయిలో ఉన్నవారిని గుర్తించండి. అప్పుడు ఎన్ని కంపెనీల్లో దళితులు, ఆదివాసీలు, ఓబీసీలు, ఈబీసీలు, మైనార్టీలు సీఈఓ, పెద్ద పొజిషన్‌లో ఉన్నారో చూడండి. ఒక్కరూ కూడా ఉండరు. అలాగే అదానీ గ్రూప్ సంస్థల ఉద్యోగుల జాబితాను చూడండి. అక్కడ పెద్ద హోదాలో ఒక్క దళితుడు, వెనుకబడిన తరగతి, ఎస్టీ వ్యక్తి కనిపించరు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లోని ప్రచారక్‌లను చూడండి. అక్కడ ఓబీసీ, దళిత, ఆదివాసీ వర్గాలకు చెందిన ఒక్క ప్రచారక్ కూడా మీకు కనిపించరు. ఇదే బీజేపీ రాజకీయ విధానం."

'సిద్ధాంతాల విషయంలో కాన్షీరామ్ ఎప్పుడూ రాజీపడలేదు'

కాన్షీరామ్ తన సిద్ధాంతాల విషయంలో ఎప్పుడూ రాజీపడలేదని రాహుల్ గాంధీ తెలిపారు. ఒకవేళ ఆయన అలా చేసి ఉంటే ఆయన చిత్రపటం ఇక్కడ ఎప్పటికీ ప్రదర్శితమయ్యేది కాదన్నారు. ఈ రోజు కాన్షీరామ్ స్మరించుకుందామని అన్నారు. ఆయన పోరాటం, దార్శనికత దేశ రాజకీయాలపై ప్రభావం చూపిందన్నారు. మన ఆలోచనల కోసం పోరాడకపోతే ఏమీ సాధించలేమన్నారు. "ఈ ప్రసంగం చేసే ముందు బాబాసాహెబ్ అంబేద్కర్ విద్య గురించి ఎలా మాట్లాడేవారో నేను ఆలోచిస్తున్నాను. ఆయన సంస్థాగత ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. కాన్షీరామ్ రాత్రిపూట ఉత్తర్‌ప్రదేశ్ అంతటా తిరిగేవారు. ఆయన తనతో ఒక పెన్ను తీసుకెళ్లేవారు. సమాజంలోని 15 శాతం మంది కచ్చితంగా ప్రయోజనం పొందుతున్నప్పటికీ 85 శాతం మంది కూడా ప్రయోజనం పొందే విధంగా పెన్ను ఉండాలని అభిప్రాయపడేవారు. కానీ ఇప్పుడు ఏమి జరిగింది? బీజేపీ ఒక కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టింది. బీజేపీ పెన్ను నుంచి దాని క్యాప్‌ను వేరు చేసింది. క్యాప్‌ను పక్కన పెట్టింది. ఇప్పుడు పెన్ను మాత్రమే పట్టుకుని తిరుగుతుంది. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఇప్పుడు జీవించి ఉంటే కాన్షీరామ్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయి ఉండేవారు" అని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.

# భయంతో ఎవరూ గ్యాస్ బుక్ చేయొద్దు

దేశంలో ఎల్‌పీజీ వంటగ్యాస్ కొరత లేదని, భయంతో ఎవరూ గ్యాస్ బుక్ చేయొద్దని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రజలు భయాందోళనతో వెంటవెంటనే ఎల్‌పీజీ గ్యాస్ బుకింగ్స్ చేస్తున్నారని భారత చమురు శాఖ సంయుక్త కార్యదర్శి(మార్కెటింగ్, ఆయిల్ రిఫైనరీ) సుజాత శర్మ తెలిపారు. మిడిల్ ఈస్ట్ యుద్ధం ప్రారంభం కావడానికి ముందు ప్రతిరోజు దాదాపు 55.7 లక్షల ఎల్‌పీజీ బుకింగ్స్ జరిగేవని, ఇప్పుడు వాటి సంఖ్య ఏకంగా 75.7 లక్షలు దాటిందన్నారు. ప్రజలు భయాందోళనతోనే భారీ బుకింగ్స్ చేస్తున్నారని ఈ గణాంకాలతో స్పష్టమవుతోందని ఆమె చెప్పారు. ఇంతగా ఆందోళన అక్కర్లేదని, దేశంలోని 25వేల ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లలో ఏ ఒక్కరి దగ్గరా గ్యాస్ స్టాక్ పూర్తిగా అయిపోలేదని సుజాత శర్మ స్పష్టం చేశారు. శుక్రవారం దిల్లీలో కేంద్ర మంత్రిత్వ శాఖల సంయుక్త మీడియా సమావేశంలో ఈవివరాలను ఆమె వెల్లడించారు.

**పెట్రోలు, డీజిల్‌ల తయారీలో స్వయం సమృద్ధి**

"దేశంలోని అన్ని పెట్రోలు బంక్‌లకు పెట్రోలు, డీజిల్‌ల సప్లై నిలకడగానే జరుగుతోంది. అన్ని బంక్‌లలోనూ పెట్రోలు, డీజిల్ లభిస్తున్నాయి. పెట్రోలు, డీజిల్‌ల తయారీలో భారత్ స్వయం సమృద్ధిని సాధించింది. ఏటా 258 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును శుద్ధిచేసే కెపాసిటీ భారతదేశ రిఫైనరీలకు ఉంది. ప్రస్తుతం దేశంలోని అన్ని రిఫైనరీలు 100 శాతం కెపాసిటీతో పనిచేస్తున్నాయి. మన



దేశ రిఫైనరీల దగ్గర తగినన్ని ముడి చమురు నిల్వలు కూడా ఉన్నాయి. అందుకే పెట్రోల్, డీజిల్ సప్లైలో ఇబ్బంది ఏర్పడదు. మార్చి 5 నుంచి డొమెస్టిక్ ఎల్‌పీజీ ఉత్పత్తిని 30 శాతం పెంచాం. ప్రజల ఇళ్లకు వంటగ్యాస్ సప్లైలో అవాంతరం లేకుండా చూసేందుకే ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుంది" అని భారత చమురు శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ పేర్కొన్నారు.

**వాణిజ్య వినియోగదారులంతా పీఎన్‌జీ కనెక్షన్ తీసుకోవచ్చు!**

"అయితే ఇప్పటికీ ఎల్‌పీజీ పరిస్థితి అనేది భారత ప్రభుత్వానికి ఆందోళనకర అంశంగానే ఉంది. దేశంలోని గృహాలకు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) సప్లై అంతరాయం లేకుండా జరుగుతోంది. ప్రస్తుతం భారత్‌లో 1.5 కోట్ల పీఎన్‌జీ డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రధాన నగరాల్లోని సింహభాగం వాణిజ్య వినియోగదారులకు ఎల్‌పీజీ కనెక్షన్లే ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితి కారణంగా వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ఇబ్బందుల తొలగింపునకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతోంది. ఇలాంటి వాణిజ్య వినియోగదారులంతా ప్రత్యామ్నాయంగా పీఎన్‌జీ కనెక్షన్‌ను తీసుకోవచ్చు. ఇందుకోసం వారు ఆ నగరంలోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ప్రొవైడర్లు లేదా డీలర్లను సంప్రదించాలి. తద్వారా ఎల్‌పీజీ సప్లైలపై కొంత ఒత్తిడి తగ్గుతుంది" అని సుజాత శర్మ సూచించారు.

**రాష్ట్రాలకు అదనపు కిరోసిన్ : కమర్షియల్ సిలిండర్ల పంపిణీ బాధ్యత**

"కమర్షియల్ వంటగ్యాస్ సిలిండర్లను ప్రాధాన్యతా క్రమంలో పంపిణీ చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాం. సరైన కస్టమర్లకు సకాలంలో సిలిండర్లు చేరేందుకు అనుగుణంగా ప్రాధాన్యతా మార్గదర్శకాలను రూపొందించాలని మేం రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం. ప్రస్తుత ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్రాలకు అదనంగా 48వేల కిలో లీటర్ల కిరోసిన్‌ను మంజూరు చేశాం. మూడు నెలలకోసారి ప్రజలకు పంపిణీ చేసేందుకు రాష్ట్రాలకు మంజూరు చేసే 1 లక్ష కిలో లీటర్ల కిరోసిన్ కోటాకు అదనంగా ఈ కేటాయింపు జరిగింది. ఇంధన నిల్వలపై ప్రచారమయ్యే వదంతులను నమ్మొద్దని మేం ప్రజలను కోరుతున్నాం. భయంతో గ్యాస్ బుకింగ్స్ చేయొద్దు" అని సుజాత శర్మ సూచించారు.

# ఈశాన్యంలో బీజేపీతోనే శాంతి

ఈశాన్య రాష్ట్రాల్లో శాశ్వతంగా శాంతిస్థాపనకు బీజేపీ చర్యలు చేపట్టిందని, కానీ స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ వివిధ ఒప్పందాలు చేసుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. బాంబు పేలుళ్లు, తుపాకీ కాల్పుల మోతలు గతంలో ఈశాన్య రాష్ట్రాల్లో వినిపించేవని, కానీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు వచ్చాక ఇక్కడి పరిస్థితి మారిపోయిందని ఆయన తెలిపారు. ఇప్పుడు అసోం రాష్ట్రం శాంతి, అభివృద్ధిలలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందన్నారు.

అసోంలోని కోక్రఝర్ జిల్లాలో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి గువహటి నుంచి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. కోక్రఝర్‌లో జరిగే సభకు మోదీ వెళ్లాల్సి ఉండగా, అకస్మాత్తుగా వర్షం కురవడంతో ఆయన ప్రయాణానికి ఆటంకం కలిగింది. స్థానికుల భూములను చొరబాటుదారులకు కట్టబెట్టడం ద్వారా భారత జాతీయ భద్రతను కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలోకి నెడుతోందని మోదీ విమర్శించారు. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని శిక్షించి, ఈ దేశంలో చొరబాటుదారులకు చోటు లేదనే స్పష్టమైన సందేశాన్ని ఇవ్వాలని అసోం ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అనేది అబద్ధపు హామీల దుకాణమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం సమాజంలోని వివిధ వర్గాల ప్రజల మధ్య హస్తం పార్టీ చీలికలను సృష్టిస్తోందని ఆయన మండిపడ్డారు. బోడోల్యాండ్‌కు చెందిన చాలా తరాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ తప్పుడు కలల ప్రపంచంలో ఉంచి కాలయాపన చేసిందన్నారు. కేంద్రంలో, అసోంలో బీజేపీ అధికారంలోకి వచ్చాకే బోడో శాంతి ఒప్పందంపై సంతకాలు జరిగాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. దీని ద్వారా అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చామన్నారు.

**బోనస్ గిఫ్టుగా నాలుగు సూపర్ అబద్ధాలు**

"కాంగ్రెస్‌కు చెందిన అబద్ధపు హామీల దుకాణంలో ప్రతీ అబద్ధపు హామీతో పాటు నాలుగు సూపర్ అబద్ధాలను బోనస్ గిఫ్టుగా ఇస్తుంటారు. ఎందుకంటే ఆ హామీలను నెరవేర్చాలనే ఉద్దేశమే కాంగ్రెస్ పార్టీకి ఉండదు. బీజేపీ అసోంలో గెలిచాకే, బోడోల్యాండ్‌లో శాంతి, వికాసం మొదలయ్యాయి. బోడో వర్గం ప్రజలు భాషను, సంస్కృతిని కాపాడుకుంటున్న తీరును తలుచుకుంటే నాకు గర్వంగా అనిపిస్తుంది. మీ ప్రేమకు నేను



రుణపడిపోయాను. ఇక్కడ అభివృద్ధి పనులు చేసి ఆ రుణాన్ని తీర్చుకుంటాను. కొన్నివారాల క్రితం, బోడో సంస్కృతితో ముడిపడిన కార్యక్రమాలను చూసే అవకాశం నాకు గువాహటిలో లభించింది. 2020 అగ్రిమెంట్‌లో భాగంగా మేం ఇచ్చిన హామీలన్నీ ఒకదాని తర్వాత ఒకటిగా అమలుచేసి తీరుతాం. బోడో భాషకు ఇప్పటికే సహ అధికార భాష హోదాను ఇచ్చాం. బోడోల్యాండ్ వికాసానికి రూ.1,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ఇచ్చాం. ప్రస్తుతం కోక్రఝర్‌లో ఒక మెడికల్ కాలేజీ కూడా ఉంది. ఇళ్లకు తిరిగొచ్చిన కుమారుల తల్లులు అందరూ నాకు దీవెనలు ఇస్తున్నారు. ఆ యువకులంతా ఇప్పుడు కుటుంబాలతో సంతోషంగా, శాంతితో జీవిస్తున్నారు" అని ప్రధాని మోదీ తెలిపారు.

**ప్రధాని ప్రారంభించిన ప్రాజెక్టులివీ**

అసోంలోని కోక్రఝర్ జిల్లాకు సంబంధించిన రూ.4,570 కోట్లు విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు.

కోక్రఝర్ జిల్లా బాష్‌బరీలో రైల్వేశాఖకు చెందిన పీరియాడిక్ ఓవర్ హాలింగ్ (పీఓహెచ్) వర్క్‌షాప్ పనులకు ప్రధాని మోదీ శుక్రవారం పునాది రాయి వేశారు. ఈ ప్రాజెక్టు వల్ల స్థానికంగా రైళ్ల నిర్వహణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయి.

ప్రధాని పచ్చజెండా ఊపి కోక్రఝర్ జిల్లాతో పాటు ఈశాన్య రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని పెంచే మూడు కొత్త రైలు సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ మూడు రైలు సర్వీసుల్లో కామాఖ్య – చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గువహటి – న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్, నారంగి – అగర్తలా ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి.

కామాఖ్య – చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అనేది ఈశాన్య రాష్ట్రాలతో దక్షిణ భారతదేశాన్ని లింక్ చేస్తుంది.

ఈ కొత్త రైలు సర్వీసులు అసోంలో టూరిజం, రవాణా, వ్యవసాయం, గ్రామీణ వికాసాలకు ఊతం ఇస్తాయి.

అసోం మాలా 3.0 అనే ప్రధానమైన రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టు పనులకు ప్రధాని మోదీ శుక్రవారం భూమిపూజను నిర్వహించారు. రూ.3,200 కోట్లు విలువైన ఈ ప్రాజెక్టు ద్వారా అసోంవ్యాప్తంగా 900కుపైగా కి.మీ రోడ్లను నిర్మించనున్నారు. నేషనల్ హైవేలను, గ్రామీణ రోడ్లతో అనుసంధానించనున్నారు.

బోడోలాండ్ టెర్రిటోరియల్ కౌన్సిల్ ఏరియాలో 6 రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ భూమి పూజను నిర్వహించారు. ఇందులో భాగంగా రూ.1,100 కోట్లతో నాలుగు ఫ్లై ఓవర్లు, రెండు బ్రిడ్జీలను నిర్మించనున్నారు.

ఇక మార్చి 14న (శనివారం రోజు) అసోంలోని సిల్చార్‌లో వివిధ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ భూమి పూజ నిర్వహించనున్నారు. పనులు పూర్తయిన పలు ప్రాజెక్టులను దేశానికి అంకితం ఇవ్వనున్నారు. ఈ ప్రాజెక్టుల మొత్తం విలువ దాదాపు రూ.23,550 కోట్లు.

వచ్చే నెలలోనే అసోం ఎన్నికలు?

వచ్చే (ఏప్రిల్) నెలలోనే అసోంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో రెండు రోజుల పర్యటన కోసం శుక్రవారం రోజే అసోంకు ప్రధాని మోదీ చేరుకున్నారు. ఇప్పటికే వరుసగా రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగించింది. ఈసారి ఎన్నికల్లోనూ గెలిచి, వరుసగా మూడోసారీ అసోం అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలనే సంకల్పంతో మోదీసేన ఉంది.

## దేశరైతులను ఆదుకోవడానికి కృషి

ఎన్డీఏ ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి, దేశం స్వయం సమృద్ధి సాధించడానికి కృషి చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ మరోసారి దేశం పట్ల తమ నిబద్ధత లోపాన్ని ప్రదర్శించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. యుద్ధాల వల్ల తలెత్తిన సంక్షోభ సమయాల్లో కూడా కాంగ్రెస్ తప్పుడు సమాచారాన్ని, అసత్యాలను ప్రచారం చేయడానికే పరిమితమైందని విమర్శించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. అక్కడి నుంచే దేశవ్యాప్తంగా అర్హులైన 9.3 కోట్లకు పైగా రైతులకు పీఎం కిసాన్ పథకం కింద 22వ విడత నిధులను విడుదల చేశారు. "మేము టీ తోట కార్మికులకు భూమి పట్టాలు ఇచ్చాం. వారికి జరిగిన చారిత్రక అన్యాయాన్ని అంతం చేశాం. వాస్తవానికి టీ తోట కార్మికులకు భూమి పట్టాలు ఇవ్వడం ద్వారా నా రుణాన్ని తీర్చుకుంటున్నాను. మీరు ఉత్పత్తి చేసిన టీని అమ్మడం ద్వారా నేను ఈ స్థానానికి చేరుకున్నాను. నాకు మీ ఆశీస్సులు ఉన్నాయి. అసోం అన్ని ఈశాన్య రాష్ట్రాలకు ఒక మోడల్‌గా మారుతోంది. గత పదేళ్లలో అసోంలో జరిగిన అభివృద్ధిని చూసి బంగాల్ ప్రజలు రాబోయే ఎన్నికల్లో బీజేపీ సర్కార్‌ను కోరుకుంటున్నారు. "

**వారి కోసం కాంగ్రెస్ ఏం చేయలేదు : మోదీ**

టీ తోట కార్మికులకు భూమి హక్కులను అందించడం ద్వారా అసోంలోని ఎన్డీఏ సర్కార్ ఆ సమాజానికి జరిగిన చారిత్రక అన్యాయాన్ని అంతం చేస్తోందని మోదీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసోంలో అధికారంలో ఉన్నప్పుడు టీ తోట కార్మికులను ఎప్పుడూ పట్టించుకోలేదని ఆరోపించారు. భారత్‌ను దశాబ్దాలుగా విదేశాలపై ఆధారపడేలా కాంగ్రెస్ చేసిందని, కానీ ఎన్డీఏ ప్రభుత్వం దానిని క్రమంగా మార్చిందని వెల్లడించారు.

## తప్పనిసరి నెలసరి సెలవులపై పిటిషన్



మహిళల నెలసరి సెలవులకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళా విద్యార్థులు, కార్మికులకు నెలసరి సెలవులు కల్పించే దేశవ్యాప్త విధానాన్ని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) స్వీకరించడానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. రుతుక్రమ సెలవులు తప్పనిసరి చేస్తే ఎవరూ వారికి ఉద్యోగాలు ఇవ్వరని అభిప్రాయపడింది. అలాంటి చట్టం చేస్తే తాము పురుషుల కంటే తక్కువ అన్న భావన మహిళల్లో కలిగే అవకాశం ఉందని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ బెంచ్ అభిప్రాయపడింది. సంస్థల యాజమాన్యాల మనస్తత్వం మీకు తెలియదంటూ ఫిటిషన్ దారును ఉద్దేశించి వ్యాఖ్యానించింది.

**ఆ చట్టాన్ని తీసుకువస్తే, ఎవరూ వారిని నియమించుకోరు!**

విచారణ సందర్భంగా, చట్టం ద్వారా నెలసరి సెలవులను తప్పనిసరి చేయడం వల్ల కలిగే సామాజిక పరిణామాల గురించి ప్రధాన న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ విషయంలో మహిళల్లో నెలసరి అంశంపై అవగాహన కల్పించడం వేరని, దానిని సెన్సేషన్ చేయడం వేరని బెంచ్? పేర్కొంది. ఒకవేళ నెలసరి సెలవును తప్పనిసరి చేస్తూ చట్టాన్ని తీసుకువస్తే, ఆ మరుక్షణమే ఎవరూ వారిని నియమించుకోరని తెలిపింది. ఈ సందర్భంగా, పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ఎం ఆర్ షంషద్, కొన్ని రాష్ట్రాలు, సంస్థలు ఇప్పటికే రుతుక్రమ సెలవులను కల్పించడానికి చర్యలు తీసుకున్నాయని ఆయన ఎత్తి చూపారు. అందుకు కేరళలో తీసుకున్న చర్యలను ఉదహరించారు. అక్కడ పాఠశాలల్లో సడలింపులు ప్రవేశపెట్టారని, అనేక ప్రైవేట్ కంపెనీలు స్వచ్ఛందంగా ఉద్యోగులకు సెలవులను అందించాయని ఆయన గుర్తుచేశారు.

**దీనికి బెంచ్ ఏమందంటే?**

ఈ విషయంపై బెంచ్ స్పందిస్తూ, ఆ నిర్ణయాలన్నీ వారు స్వచ్ఛందంగా తీసుకున్నారని సీజేఐ అన్నారు. కానీ చట్టం ద్వారా అలాంటి నిబంధనలను తప్పనిసరి చేయవద్దని హెచ్చరించారు. "సెలవులను వారు స్వచ్ఛందంగా ఇవ్వడం చాలా బాగుంది. చట్టంలో ఇది తప్పనిసరి అని మీరు చెప్పిన వెంటనే, ఎవరూ వారికి ఉద్యోగాలు ఇవ్వరు. న్యాయవ్యవస్థలో లేదా ప్రభుత్వ ఉద్యోగాల్లో వారిని ఎవరూ తీసుకోరు. ఫలితంగా వారి కెరీర్ ముగుస్తుంది" అని సీజేఐ వ్యాఖ్యానించారు. మహిళల పనిప్రదేశాల్లో అవగాహనలపై, అలాగే వృత్తిపరమైన వృద్ధిపై ఇటువంటి చర్యల సంభావ్య ప్రభావాన్ని కూడా ధర్మాసనం హైలైట్ చేసింది.

**గతంలో కూడా ఇలాంటి పిటిషనే ఒకటి!**

గతంలో కూడా మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులను తప్పనిసరి చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలో రెండు రాష్ట్రాలు మహిళలకు నెలసరి సెలవులు ఇస్తున్నాయని, మిగతా రాష్ట్రాల్లోనూ దీన్ని పాటించేలా ఆదేశాలు జారీ చేయాలన్న పిటిషన్?ను సుప్రీంకోర్టు నిరాకరించింది. విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్?ను కొట్టివేసింది. నెలసరి సెలవులు మంచి నిర్ణయమే, అయినప్పటికీ దానివల్ల మహిళలు ఉద్యోగ అవకాశాలకు దూరం కావొచ్చని ధర్మాసనం అభిప్రాయపడింది. అప్పట్లో భారత ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. మహిళలకు నెలసరి సెలవులు ఇస్తే వారు మరింత ఎక్కువగా ఉద్యోగాల్లో చేరేందుకు ప్రోత్సహించినట్లు అవుతుందని అభిప్రాయపడింది. సెలవులను తప్పనిసరి చేయాలని యజమానులను బలవంతపెడితే అది ప్రతికూల పరిస్థితులకు దారితీసే అవకాశం ఉందని పేర్కొంది. ఫలితంగా, మహిళలను ఉద్యోగాల్లో నియమించుకునే అవకాశాలు కూడా తగ్గొచ్చని తెలిపింది. అయితే, అలాంటి పరిస్థితలను తాము కోరుకోవట్లేదని ధర్మాసనం పేర్కొంది. మహిళల ప్రయోజనాల కోసం కొన్నిసార్లు మనం చేసే ప్రయత్నాలు వారి భవిష్యత్తుకు అడ్డంకిగా మారవచ్చునని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది.

## సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అభిశంసనకు ఉభయ సభల్లో విపక్షాల నోటీసులు

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించడానికి ప్రతిపక్షాలు పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో నోటీసులు ఇచ్చాయి. శుక్రవారం లోక్?సభ, రాజ్యసభకు అభిశంసన తీర్మాన నోటీసులు అందజేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపారు. 130 మంది లోక్‌సభ ఎంపీలు, 63 మంది రాజ్యసభ సభ్యులు నోటీసుపై సంతకం చేసినట్లు పేర్కొన్నారు. అయితే సీఈసీపై పార్లమెంటులో నోటీసు ఇవ్వడం ఇదే మొదటిసారి. జ్ఞానేశ్‌కుమార్‌పై పక్షపాతం, ఓట్ల తొలగింపు, అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించడం వంటి 7 అభియోగాలను విపక్షాలు మోపాయి. ఇండియా కూటమిలోని అన్ని పార్టీల ఎంపీలు నోటీసుపై సంతకం చేశారని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే కూటమిలో లేని ఆప్?, కొంతమంది స్వతంత్ర ఎంపీలు కూడా సంతకం చేశారని పేర్కొన్నాయి. మరికొంత మంది సంతకం చేసేందుకు ఆసక్తిని వ్యక్తం చేశారని చెప్పాయి. సీఈసీ జ్ఞానేశ కుమార్?పై మొత్తం ఏడు అభియోగాలను నమోదు చేశారు విపక్షాల ఎంపీలు. వాటిలో ముఖ్యంగా ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్) ప్రక్రియలో బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. విధి నిర్వహణలో పక్షపాత ధోరణి ఎన్నికల్లో అవకతవకలపై దర్యాప్తునకు ఉద్దేశపూర్వకంగా అడ్డుపడటం, పెద్ద ఎత్తున ఓట్లను తొలగించడం వంటివి ఆరోపణలు ఉన్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించడానికి అనుసరించే ప్రక్రియ ఉంటుంది.

# గ్యాస్ బుకింగ్‌లో అవస్థలు

-మొదటిపేజీ తరువాయి
కొన్ని పని చేయడం లేదు. దీంతో వినియోగదారులు నేరుగా ఏజెన్సీల వద్దకు పరుగులు పెడుతున్నారు. ఒక్కసారిగా రద్దీ పెరగడం, బుకింగ్ సిస్టమ్ నెమ్మదించడం వల్ల సమస్య ఏర్పడిందని ఏజెన్సీల నిర్వాహకులు తెలుపుతున్నారు.
పరిస్థితి చేయి దాటితే బ్లాక్‌లో తీసుకునే ప్రయత్నం : డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ సాధారణ రోజుల్లో బుక్? చేస్తే ఒకటి, రెండు రోజుల్లో సిలిండర్ వస్తుంది. కానీ ఇప్పుడు వారంపైగా పడుతోందని వినియోగదారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లో భారత్, ఇండేన్, హెచ్‌పీ మూడు ఏజెన్సీలు గ్యాస్ సరఫరా చేస్తున్నాయి. 350 నుంచి 400 మంది డీలర్లు ఉండగా, అందులో 30 లక్షల ఎల్‌పీజీ కనెక్షన్లు ఉన్నాయి. సింగిల్? సిలిండర్? మాత్రమే ఉండి, అది అయిపోయిన వారంతా బుక్ చేసుకునేందుకు ఏజెన్సీల వద్ద లైన్లు కడుతున్నారు. నేరుగా ఫోన్?లో సంప్రదించేందుకు ప్రయత్నిస్తే స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. వాణిజ్య కేటగిరి సరఫరా ఆగిపోవడంతో డొమెస్టిక్ సిలిండర్లను టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, హాస్టళ్ల నిర్వాహకులు బ్లాక్?లో తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**ఎల్‌పీజీ కొరత లేదు**
రంగారెడ్డి జిల్లాలో ఎల్‌పీజీకి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం కొంగరకలాన్‌లోని కలెక్టరేట్?లో ఎల్?పీజీ డీలర్లతో సమావేశం నిర్వహించారు. సిలిండర్ పంపిణీకి ఎటువంటి అంతరాయాలు లేకుండా యథావిధిగా కొనసాగడానికి తగిన చర్యలు తీసుకోవాలని డీలర్లను ఆదేశించారు. వినియోగదారులు అవసరానికి మించి గ్యాస్ సిలిండర్లు నిల్వ చేసుకోవద్దని సూచించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిణి వనజాతరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ప్రత్యామ్నాయాలున్నాయ్? :**
గ్యాస్ స్టవ్‌కు ప్రత్యామ్నాయంగా వంటకు మోడ్రన్ ఇండక్షన్ స్టవ్, ఎలక్ట్రిక్ కుక్కర్‌లు అందుబాటులోకి వచ్చాయి. వీటితో చేస్తే తక్కువ ఖర్చుతో, ఎలాంటి హాని కలగకుండా వంట



చేసుకోవచ్చు.
అంతేకాదు సోలార్, బయోగ్యాస్, బొగ్గు కట్టెల పొయ్యి వినియోగించవచ్చు.
పశువుల వ్యర్థాల నుంచి గోబర్ గ్యాస్ ఉత్పత్తి చేస్తారు. దీనిని గృహాలు, వ్యవసాయ, పరిశ్రమల అవసరాలకు ఉపయోగించుకోవచ్చు.
ఇండక్షన్ స్టవ్ విద్యుత్తుతో పని చేస్తుంది. వంటను స్పీడ్?గా రెడీ చేసుకోవచ్చు. అలా చేస్తే గ్యాస్? కంటే తక్కువ ఖర్చవుతుంది.
ఎలక్ట్రిక్ కుక్కర్, హాట్ ప్లేట్‌తో అన్నం, కూరలు వంటివి ఈజీగా కుక్? చేసుకోవచ్చు.
ఇన్‌ఫ్రారెడ్ స్టవ్ విద్యుత్తుతో పని చేస్తుంది.
బయట గ్యాస్ సిలిండర్లు లేవు – ఇలా ఆదా చేయండి :
గ్యాస్ వెలిగించిన తర్వాత గిన్నెలు, కావాల్సిన పదార్థాల కోసం వెతకడంతో మంట మండుతుండటం వల్ల గ్యాస్ వృథా అవుతుంది.
ఉడికించే పదార్థాలకు ప్రెషర్? కుక్కర్లను ఉపయోగిస్తే దాదాపు గ్యాస్? పొదుపు చేయొచ్చు.
పెద్ద పాత్రలు, మూతలేని పాత్రలు ఉపయోగిస్తే చేసే దానికంటే ఎక్కువ వేడి చేయాలి. అంటే గంటకు 7.2 ?శాతం గ్యాస్?ని కోల్పోతాం. దానిపై మూతలు పెట్టడంతో 1.45 శాతం ఆదా అవుతుంది.
తక్కువ ఆహార పదార్థాలు వండటానికి చిన్న బర్నల్? వినియోగిస్తే 10 శాతం గ్యాస్? తక్కువ వినియోగమవుతుంది.
తక్కువ లోతు ఉన్న వంట పాత్రలు వాడితే తొందరగా వేడి బయటకు వెళ్లి గ్యాస్? వృథా అవుతుంది. లోతుగా ఉన్నవాటిని వాడితే అది వేడి అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది. దాని వల్ల అధిక గ్యాస్? వినియోగం అవుతుంది. ఇకపై వంట చేసే ముందు బియ్యం, పప్పులు లాంటివి అరగంట ముందే నానబెడితే గ్యాస్? ఆదా అవుతుంది.

# సిలిండర్ డెలివరీపై కఠిన నియమం

**హైదరాబాద్:** గ్యాస్ సిలిండర్ల డెలివరీకి ‘ఓటీపీ’ సమస్యగా మారింది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ల కొరత లేకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు అమలు చేస్తున్నది. గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే గ్యాస్ సిలిండర్ల డెలివరీలో తప్పనిసరిగా ఓటీపీ నమోదు చేసుకోవాలని, ఓటీపీ నెంబర్ చెబితేనే సిలిండర్ జారీ చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే గత పది రోజుల నుంచి డెలివరీ బాయ్స్ గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న సమయంలో ఓటీపీ నెంబర్ తప్పనిసరిగా నమోదు చేసుకుంటున్నారు. ఓటీపీ నమోదులో చాలా సమయం తీసుకుంటున్నదని డెలివరీ బాయ్స్‌తో పాటు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఖైరతాబాద్ రేషనింగ్ సర్కిల్--7 పరిధి కిందికి వచ్చే జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల పరిధిలో 81 రేషన్ దుకాణాలు ఉండగా, 9 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వీటి పరిధిలో 2,57,221 గ్యాస్ కనెక్షన్లు ఉండగా, ఒక్కో ఏజెన్సీ రోజూ 500--600 వరకు మాత్రమే సిలిండర్లు పంపిణీ చేస్తుంది. రెండు వారాల క్రితం ఒక్కో గ్యాస్ ఏజెన్సీ 700--800 వరకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసేది. రెండు వారాల క్రితం వరకు ఓటీపీ అడగకుండానే బుకింగ్ చేసుకున్న వినియోగదారుడికి సిలిండర్ పంపిణీ చేసేవారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో సిలిండర్లు పక్కదారి పట్టకుండా డెలివరీ సమయంలో పకడ్బందీగా సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

**ఓటీపీకి చాలా సమయం..**
గ్యాస్ బుకింగ్ చేసుకున్న సమయంలో ఆ గ్యాస్ కనెక్షన్ ఎవరి పేరుపై ఉంటే వారి మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. రెండు మూడు వారాల తర్వాత సిలిండర్ డెలివరీ సమయంలో డెలివరీబాయ్ బుకింగ్ సమయంలో వచ్చిన ఓటీపీని అడుగుతాడు. ఆ ఇంటి యజమానురాలు కనెక్షన్ ఎవరి పేరుపై ఉందో వారికి ఫోన్లు చేసి ఓటీపీ నెంబర్ తీసుకుని మళ్లీ డెలివరీ బాయ్‌కు చెప్పగానే తాజా బిల్లుతో పాటు వచ్చే ఓటీపీ, బుకింగ్ సమయంలో వచి?చన ఓటీపీ సరిపోవాల్సి ఉంటుంది. తేడా వస్తే సమయం అంతా వృథా అవుతుందని డెలివరీ బాయ్స్ వాపోతున్నారు. ఒక్కో సిలిండర్ పంపిణీకి గతంలో ఐదు నిమిషాలు పడితే, ఇప్పుడు పావుగంట సమయం తీసుకుంటున్నది. దీని వల్లనే సిలిండర్ల పంపిణీలో జాప్యం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు.

**ఆందోళన వద్దు.. కొరత లేదు**





కావలసినన్ని సిలిండర్లు ఉన్నాయి. వచ్చిన చిక్కల్లా ఓటీపీతోనే. ప్రతి సిలిండర్ డెలివరీలోనూ ఓటీపీ నమోదు చేసుకుని ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే చాలా సమయం తీసుకుంటుంది. మా ఏజెన్సీ పరిధిలో రెండు వారాల క్రితం వరకు రోజుకు 800 సిలిండర్లు పంపిణీ చేసేవాళ్లం. ఇప్పుడు 600 మాత్రమే చేయగలుగుతున్నాం. డెలివరీ బాయ్స్ సైతం సిలిండర్లను అనుకున్న స్థాయిలో ఇవ్వలేకపోతున్నారు. ప్రస్తుతం మా ఏజెన్సీ పరిధిలో బుకింగ్ చేసుకున్న రెండు రోజుల్లోనే గ్యాస్ సరఫరా అవుతోంది. గృహావసరాల డొమెస్టిక్ సిలిండర్ల గురించి ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కమర్షియల్ సిలిండర్ల కొరత మాత్రం ఉంది. బుకింగ్ సమయంలో వచ్చే ఓటీపీని కనెక్షన్ ఉన్న వినియోగదారుడు తప్పనిసరిగా భద్రపరచుకోవాలి. బుకింగ్ సమయంలో వచ్చే ఓటీపీకి, డెలివరీ సమయంలో వచ్చే ఓటీపీకి ట్యాలీ కావలసి ఉంటుంది. త్వరత్వరగా ఓటీపీ నెంబర్ చెబితే అంతే త్వరగా సిలిండర్ల పంపిణీ కూడా జరుగుతుంది. చాలామంది సిలిండర్లు దొరకవేమోనని ఆందోళన చెందుతున్నారు. అది సరికాదు. గ్యాస్ గోడౌన్లలో కావలసినన్నీ సిలిండర్లు స్టాక్‌లో ఉన్నాయి.

**అక్రమార్కులపై కొనసాగుతున్న దాడులు**
బంజారాహిల్స్: గ్యాస్ సిలిండర్ల రీఫిల్లింగ్ సెంటర్లతో పాటు వాణిజ్య సిలిండర్ల స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్న ప్రాంతాలపై పౌర సరఫరాల శాఖ అధికారులు, టాస్?కఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు కొనసాగిస్తున్నారు. గురువారం జూబ్లీహిల్స్ జోన్ టాస్?కఫోర్స్ ఎస్ఐ రవిరాజ్, రేషనింగ్ ఖైరతాబాద్ సర్కిల్--7 జూనియర్ ఎంక్వైరీ ఇన్‌స్పెక్టర్లు టి.సాయికిరణ్, రాచకొండ సాహిత్‌సాగర్ తదితరులు వెంకటగిరిలో దాడులు చేశారు. అచిన్‌తల్వార్ బాలాజీ అనే వ్యక్తి డొమెస్టిక్ సిలిండర్ల నుంచి మినీ సిలిండర్లకు గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నట్లుగా సమాచారం రావడంతో దాడులు చేశారు. ఇందులో భాగంగా రెండు డొమెస్టిక్ సిలిండర్లతో పాటు 35 మినీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. బాలాజీపై కేసు నమోదు చేశారు. అలాగే అమీర్‌పేట, ఎస్సార్‌నగర్ ప్రాంతాల్లో రేషనింగ్ అధికారులు దాడులు చేసి అక్రమంగా వినియోగిస్తున్న 11 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. నిరంతరం ఈ దాడులు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

# రాష్ట్రంలో 810 ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుంది

## అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ఉపేక్షించబోము

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**హైదరాబాద్ :** రాష్ట్రంలో 810 ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్‌పిజి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం, అక్రమంగా మళ్లీంచడం, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమిస్తామని ఆయన హెచ్చరించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకమారు ఎల్‌పిజి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మూసీ ప్రాజెక్టుకు బీజేపీ వ్యతిరేకం కాదు..

-మొదటిపేజీ తరువాయి
మూసీ నది హైదరాబాద్ నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని బీజేపీ కోరుకుంటోందని తెలిపారు. అయితే, ‘గాంధీ సరోవర్’ వంటి ప్రాజెక్టుల కోసం మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదని, ఇళ్లకు నష్టం కలగకుండానే నదిని శుద్ధి చేయవచ్చని ఆయన సూచించారు. గుజరాత్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ఉదాహరణగా తీసుకునే వారు, అక్కడ నరేంద్ర మోదీ అనుసరించిన విధానాలను గమనించాలని రాంచందర్ రావు హితవు పలికారు. అక్కడ సుమారు 4 వేల కుటుంబాలకు ముందుగా పునరావాసం కల్పించి, ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేపట్టారని గుర్తుచేశారు. ప్రజల జీవితాలను దెబ్బతీయకుండా చేసేదే నిజమైన అభివృద్ధి అని అన్నారు. గాంధీ విగ్రహాన్ని ఎంత ఎత్తులో నిర్మించినా తమకు అభ్యంతరం లేదని, కానీ పేదల జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం పోరాటం తప్పదని హెచ్చరించారు. మరోవైపు, దేశంలో ఇంధన కొరతపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన బాధ్యతారాహిత్యంగా అభివర్ణించారు. అంతర్జాతీయంగా యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ ఇప్పటికే సంబంధిత దేశాలతో మాట్లాడి చమురు సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. భారతదేశం కేవలం ఒక ప్రాంతంపైనే ఆధారపడదని, 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచి వస్తుందని చెప్పారు. రవాణాలో స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చని, కానీ గ్యాస్, పెట్రోల్ కొరత మాత్రం ఉండదని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హామీ ఇచ్చిందని, ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

## ఆర్టీసీలో సమ్మె సైరన్

-మొదటిపేజీ తరువాయి
కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు వెంటనే జరపాలని యాజమాన్యానికి కోరారు. ఆర్టీసీ సమ్మె తేదీపై 14 రోజుల తర్వాత నిర్ణయం ఉంటుందని జేఏసీ నేతలు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెకు వెళ్లడం ఖాయమని తేల్చి చెప్పారు. నోటీసులు ఇచ్చేందుకు ముందు ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు హైదరాబాద్?లోని బస్?భవన్? వద్దకు చేరుకుని శాంతియుత నిరసనకు దిగారు. అనంతరం పలువురు నాయకులు ఉపన్యాసాలు ఇచ్చి ఆర్టీసీ ఈడీకి నోటీసులు అందజేశారు. ఈవీ బస్సుల్లో ఆర్టీసీ ఉద్యోగులే పనిచేయాలని, వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలని ధర్నా చేశారు.

**వెనక్కి వెళ్లే ప్రసక్తి లేదు**
ఆర్టీసీని ఎందుకు ప్రభుత్వంలో విలీనం చేయడం లేదని, అన్యాయంగా యూనియన్లను సర్కారు రోడ్డెక్కించిందని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి వెళ్లే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. కాంగటట్రస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని నేతలు తేల్చిచెప్పారు. గవర్నర్? వద్ద ఉన్న ఆర్టీసీ విలీన బిల్లుకు ఆమోదముద్ర ఎందుకు వేయించడం లేదని ప్రశ్నించారు. కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రభుత్వంతోనే మా యుద్ధం**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లు తమకిచ్చిన హామీల కోసం ఎదురు చూశామని ఇక తమకు ఓపిక నశించిపోయిందని కార్మిక సంఘాల జేఏసీ వ్యాఖ్యానించింది. ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు భరోసా లేదా? తాము ఎలా బతకాలి? అని వాపోయారు. తమకు బడ్జెట్?లో ప్రత్యేకంగా వాటా కావాలన్నారు. అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్‌ను ఎందుకు మార్చరని ప్రశ్నించిన ఆర్టీసీ జేఏసీ నేతలు, యాజమాన్యానికి తనకు ఎలాంటి యుద్ధం లేదని చెప్పారు. కేవలం ప్రభుత్వంతోనే యుద్ధమన్నారు.

**కార్మిక సమాజానికి వ్యతిరేక ప్రభుత్వం**
తాము ఎన్ని పోరాటాలు చేసినా, ఎన్ని సభలు పెట్టినా ఈ ప్రభుత్వం చర్చలకు కూడా పిలువలేదని, అసలు రాష్ట్రంలో ప్రజాపాలన ఉందా? అని ఆర్టీసీ జేఏసీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం చేయాల్సిన క్రతువు చేసిందని ఈ ప్రభుత్వం మిగిలింది ఎందుకు చేయలేదని ప్రశ్నలు సంధించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోపై ఇప్పుడు ఏం చెబుతారని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సమాజానికి వ్యతిరేకంగా పనిచేస్తోందన్నారు. ఆర్టీసీ హక్కులను కాపాడుతామని, ఆర్టీసీతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం ముందుకు పోలేదని హెచ్చరించారు. మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, మరి ఆర్టీసీని ఎందుకు ప్రభుత్వంలో విలీనం చేసుకోవడం లేదని జేఏసీ నేతలు ప్రశ్నించారు. తమ డిమాండ్ల సాధన కోసం అవసరమైతే అసెంబ్లీ ముందు ఆందోళనకు సైతం వెనుకాడబోమని స్పష్టం చేశారు. జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు.

## తెలంగాణ జిల్లాలకు మహర్దశ

-మొదటిపేజీ తరువాయి
ఇప్పటికే ఆయా జిల్లా కేంద్రాలకు సమీపంలో రోడ్లు ఉంటే వాటిని అనుసంధానించి రింగ్ రోడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ రహదారులకు రింగు రోడ్లను అనుసంధానించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ – విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే నుంచి నాగార్జునసాగర్ చేరేందుకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపైనా అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఆర్వోబీలు, ఆర్యూబీల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, అవసరమైన నూతన ఆర్వోబీలు, ఆర్యూబీల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బోధనాసుపత్రులు, ఇతర పెద్దాసుపత్రుల నిర్మాణలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇక ప్రభుత్వ శాఖలు ఇకనుంచి తప్పనిసరిగా ఎలక్ట్రిక్ వాహనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. కాలుష్య రహిత రవాణా వ్యవస్థ లక్ష్యంగా పని చేయాలని చెప్పారు. కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని ప్రభుత్వ శాఖలు అద్దెకు తీసుకునే వాహనాలు సైతం ఈవీలే ఉండాలని తెలిపారు. రవాణా శాఖలోని మాన్యువల్ విధానాలకు స్వస్తి చెప్పాలని, మొత్తం ఆన్లైన్లోనే కార్యకలాపాలు కొనసాగించాలని ఆదేశించారు. రవాణా శాఖపై మంత్రి పొన్నంతో కలిసి సమీక్ష నిర్వహించిన సీఎం.. ఆర్టీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదన్నారు.వెంటనే సొంత భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచాలని, ప్రజల్లో చైతన్యం తేవడానికి షార్ట్ ఫిల్మ్ ప్రదర్శించాలని సూచించారు. శంషాబాద్ సమీపంలో హైస్పీడ్ రైలు కారిడార్ ప్రారంభమయ్యే ప్రాంతంలో అధునాతన బస్ టెర్మినల్కు స్థలం కేటాయిస్తామని, అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అదికారులను ఆదేశించారు.

## సభ్యుల ప్రశ్నలకు సమాదానాలు రేపటిలోగా పంపించాలి..

### అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అధికారులకు సీఎస్ ఆదేశాలు

**హైదరాబాద్ :** ఈనెల 16 వ తేదీ నుంచి ప్రారంభమవుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన అధికారులు సభ్యుల ప్రశ్నలకు సమాదానాలను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ఆదేశించారు.
అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో పెండింగులో ఉన్న ప్రశ్నలకు రావాల్సిన సమాధానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన మండలి, శాసనసభ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ రేపటిలోగా సమాధానాలు పంపించాలని అన్నారు. నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పరిపాలన, ఇంధనశాఖ, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించి అధికంగా ప్రశ్నలున్నాయని, వీటన్నింటికీ వెంటనే సమాధానాలు పంపాలని అన్నారు. బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం తో ప్రారంభమవుతాయన్నారు. బడ్జెట్ సమావేశాల నిర్వహణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

# నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి తో గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం, పడకల్ గ్రామంలో జోగు స్వాతి భర్త కిరణ్ కి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇంద్రమ్మ ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో నూతన గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విచ్చేసి స్థానిక సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన అనంతరం జోగు స్వాతి కిరణ్ దంపతులను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండ పల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ



ఎంపీటీసీ నర్సమ్మ,జోగు రమేష్, గ్రామ ఉపసర్పంచ్ జినుకుంట్ల రాఘవేందర్, వార్డు సభ్యులు జోగు విజయ్ , జిల్లెల్ల సువాసిని, లట్టుపల్లి వసంత రంగారెడ్డి, అబ్దుల్ వాజిద్, బురిగళ్ళ రాధికా రమేష్, బండగల చందు, చెవిటి విమలమ్మా, జనిగే నరసింహ, చెవిటి విజయ్ కుమార్, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలి



**ఆంజనేయులు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వామపక్షాల పోరాట ఫలితంగా అప్పటి యూపీఏ వన్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో బీబీజీ రాంజీ పథకాన్ని తీసుకు రావటం వెనక పేదలను ఆర్థికంగా మరింత బలహీన పరచటానికి ఆ పథకానికి నిధులు తగ్గించి వ్యవసాయ కూలీలను ఉపాధి హామీ పనులకు దూరం చేయటానికి చేసిన ఎన్డీఏ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలలో ఇదొక భాగమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు కల్వకుర్తి మండలం లోని తర్నికల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను పని ప్రదేశంలో కలిసి మాట్లాడడం జరిగింది. వి బి జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేస్తూ సంవత్సరంలో రెండు వందల రోజులు పని కల్పించాలని రోజుకూలి 600 ఇవ్వాలని ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా 11 మందితో ఎన్నికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహేష్ ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు జగన్ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం, కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి ఖాదర్ షరీఫ్, ఉపాధ్యక్షులు కే. నారమ్మ, సభ్యులు నవనీత, బాలయ్య, జ్యోతి ,కుసుమ ,మహేశ్వర్, ధనమ్మ ,మహేష్ ,సువర్ణ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోనీ ప్రతి కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి



**విద్యుత్ అధికారులతో పర్యటించిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలోని ప్రతి కాలనీలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు గురించి వార్డు సభ్యులను వెంట తీసుకుని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఎలాంటి సమస్యలు లేకుండా సౌకర్యాల చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను, ఎ ఈ వెంకటేశ్వర్లు, లైన్ మెన్ లక్ష్మణ్ ,వార్డ్ సభ్యులు గోసుల కొండయ్య ,పోలది రంగనాథం ,గుదట్టి కిష్టల్ ,మారేపల్లి శ్రీను,పిల్లి దేవందర్ ,ముదిగొండ రమేష్,మసిగుండ్ల వెంకటేష్,శేఖర్ ,పిట్ల సుధాకర్ ,మట్ట నిరజన్ గౌడ్ బొక్కల శ్రీనివాస్ తదితురులు పాల్గొన్నారు.

## ఇంటి వంట గ్యాస్ సిలిండర్ లను సీజ్ చేసిన రెవిన్యూ అధికారులు.

కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఆదేశాల మేరకు పట్టణములోని హోటల్లు రెస్టారెంట్లు ఇతర అంగడులు లను, ఆర్డీవో రామసుబ్బయ్య, తాసిల్దార్ సురేష్ బాబు, పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్ ధర్మవరం, చెన్నె కొత్తపల్లి, రామగిరి, తాడిమర్రి,పుట్టపర్తి, గ్రామ రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో తీవ్రంగా తనిఖీలు చేపట్టడం జరిగింది. అనుమతి లేని గ్యాస్ సిలిండర్లు 11 సీజ్ చేయడం జరిగిందని, కేసు నమోదు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. సదరు తనిఖీయందు స్టాకు వివరాలు కూడా లేదు అని తెలిపారు. అదేవిధంగా గోడౌన్ నందు కూడా ఎటువంటి స్టాక్ రిజిస్టర్ లేదు అని వారు స్పష్టం చేశారు. సదరు నివేదికను జిల్లా కలెక్టర్కు పంపుతున్నట్లు తెలిపారు. అనంతరం పట్టణంలోని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ గ్యాస్ ఏజెన్సీ, మేనేజర్ వారికి గ్యాస్ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం సూచించిన గడువు లోపల గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేయాలని తెలపడం జరిగిందన్నారు. ఇక హోటల్లు ,రెస్టారెంట్లు, వ్యాపారం చేసే వారు ఎవరైనా సరే ఇంటి గృహానికి ఉపయోగపడే సిలిండర్లు వాడరాదని కేవలం కమర్షియల్ సిరిండర్స్ మాత్రమే ఏజెన్సీ ద్వారా బుక్ చేసుకుని రసీదు పొంది వినియోగించాలని తెలిపారు. అట్లు లేని యెడల క్రిమినల్ కేసు బుక్ చేసి జరిమానా విధించబడునని తెలిపారు.

## ఆత్మ విశ్వాసం మనో ధైర్యంతో పరీక్షలు రాయండి

పాఠశాలకు, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి

ఉపాధ్యాయుల కృషి, అమ్మానాన్నల ఆశయాలు నెరవేర్చాలి

పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేటి నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలు రాస్తున్న తలకొండ పల్లి మండల విద్యార్థినీ,విద్యార్థులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.తలకొండ పల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడశీ జరిగింది అని అన్ని వసతులు కల్పించామని తెలిపారు.కష్టపడి చదివారు కాబట్టి మీ కష్టం వృథా కాదని.. మీ భవిష్యత్‌కు పునాది పదో తరగతి అని ఆయన అన్నారు.ఇష్టపడి ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి' అని పిలుపునిచ్చారు. ఉత్తమ ఫలితాలు సాధించి వందశాతం ఉత్తీర్ణత సా ధించాలని ఆకాంక్షించారు. మంచి మార్కు లు సాధించిన వారికి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు పొంది ఉన్నత విద్య చదువుతున్నారని, ఈ స్థానాన్ని నిలబెట్టుకొని ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. మీరంతా ఏకాగ్రతతో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని కోరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మొల్ల మాంబ 586 వ జయంతి వేడుకలు



**చిత్రపటానికి నివాళులర్పించిన సర్పంచ్ యాదమ్మ వెంకటయ్య గౌడ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ కుమ్మరి మొల్ల మశీభ 586 జయంతి సందర్భంగా వెల్దండ శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మొల్ల మశీభ జయంతి ని స్థానిక బస్టాండ్ లో ఘనంగ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ పాల్గొని మొల్ల మాంబ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మరియు శాలివాహన సంఘం అధ్యక్షుడు గంగాపురం రమేష్,ఉప అధ్యక్షుడు కొంట్ల శేఖర్,కోశాధికారి ,గంగాపురం మల్లేష్,ప్రధాన ఈ కార్యక్రమంలో గంగాపురం చంద్రశేఖర్,కోశాధికారి, జిల్లెల వెంకటేష్ , ఈ కార్యక్రమంలో మిగతా సంఘము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు సత్వర పరిష్కామే లక్ష్యం- ఎమ్మెల్యేవేగుళ్ళ

నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యలయంలో శుక్రవారం ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల వద్ద నుండి ఆయన స్వయంగా వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ప్రధానంగా తల్లికి వందనం, పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, భూ సంబంధిత సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే కు విన్నవించుకున్నారు.

## పదవ తరగతి విద్యార్థులు ఆత్మ విశ్వాసం తో పరీక్షలు రాయాలి



**ఉపాధ్యాయుల కృషి, అమ్మా నాన్నల ఆశయాలు నెరవేర్చాలి**

**విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేటి నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలు రాస్తున్న కల్వకుర్తి నియోజక వర్గంలో నీ విద్యార్థినీ, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో నీ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడశీ జరిగింది అని తెలిపారు. కష్టపడి చదివారు కాబట్టి మీ కష్టం వృథా కాదని.. మీ భవిష్యత్‌కు పునాది పదో తరగతి అని ఆయన అన్నారు.ఇష్టపడి ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి' అని పిలుపునిచ్చారు. ఉత్తమ ఫలితాలు సాధించి వందశాతం ఉత్తీర్ణత సా ధించాలని ఆకాంక్షించారు. మంచి మార్కు లు సాధించిన వారికి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు పొంది ఉన్నత విద్య చదువుతున్నారని, ఈ స్థానాన్ని నిలబెట్టుకొని ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. మీరంతా ఏకాగ్రతతో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని కోరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే సహకారంతో బీటీ రోడ్డు మంజూరు




**సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన గ్రామస్తులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి కి గ్రామ నాయకులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది.

అప్పన్న చెరువు టు లింగరావుపల్లి గ్రామం వరకు బీటి రోడ్డు సాంక్షన్ కావడం జరిగింది ఆ పనులు శరవేగంగా పూర్తి కావడం జరుగుతుంది అలాగే గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నటువంటి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి కి గ్రామ నాయకులు పెద్దలు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, రెడ్ క్రాస్ మెంబర్ పోతిరెడ్డి అంజి రెడ్డి వార్డు సభ్యులు సురేందర్ రెడ్డి శేఖర్ మాజీ వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి బొచ్చుపల్లి రమేష్ టేకూరి సాయిలు బొచ్చుపల్లి కృష్ణయ్య బొచ్చుపల్లి జంగయ్య బొచ్చుపల్లి వెంకటయ్య బొచ్చుపల్లి రాములు బొచ్చుపల్లి రవి రాజమౌని చెన్నయ్య రాజశేఖర్ రెడ్డి బొచ్చుపల్లి శీను నిడదవెల్లి నరసింహ ఆకుల రాజేష్ టేకురి మల్లేష్ బొచ్చుపల్లి రాజు బొచ్చుపల్లి విజయ్ లక్ష్మమ్మ చెన్నమ్మ రాములమ్మ జంగయ్య మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ.....



**స్వయం పాలన వేడుకలో పాల్గొన్న సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో స్వపరిపాలన దినోత్సవం వేడుకలు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కటి బోధన చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట గౌడ్ ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజులు పాల్గొన్నారు. వారిని ఉపాధ్యాయులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో,పాలది రంగనాథం, కిష్టల్,మారేపల్లి శ్రీను,ముదికొండ రమేష్,, శేఖర్ , ,రాఘవ రెడ్డి, చీముల తిరుపతి రెడ్డి కొయ్యల పుల్లయ్య రేవల్లి రాజు, కార్యదర్శి గిరిగౌడ్ , తదితురులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టునీ ఖండిస్తున్నాం

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు దారమోని గణేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి సర్కారు ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న నిరుద్యోగులకు ఇస్తానన్న ఉద్యోగ క్యాలెండర్ మరియు 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని నిరుద్యోగ జేఏసీ చలో హైదరాబాద్ ముఖ్య మంత్రి కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ,కల్వకుర్తి బీఆర్ఎస్ నాయకులు దారమోని గణేష్,నక్క ప్రదీప్ ,బుశిపాకుల రామకృష్ణ,బండి నారాయణ మూర్తి,జోగు విష్ణు ముందస్తు అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం.



# గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టాలి

**పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి.**

**సి.పి.ఐ.(ఎం-ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్.**



**అగ్నిధారన్యూస్ హన్మకొండ** దేశంలోని ప్రజలకు వంట గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, గ్యాస్ కొరతను సృష్టిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాలకు కాకుండా వ్యాపార అవసరాలకు గ్యాస్ సిలిండర్లు సప్లై చేస్తున్న వివిధ గ్యాస్ ఏజెన్సీ లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక్కో గ్యాస్ బండపై పెంచిన 65 రూపాయలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండలోని బస్టాండ్ సెంటర్ లో తెలంగాణ ప్రగతిశీల ఆటో డ్రైవర్స్ యూనియన్ (టి.యు.సి.ఐ. అనుబంధం) అఖిల భారత ప్రగతిశీల ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం యుగంధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ ఇటీవల నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్యాస్ ధరను 65 రూపాయలు పెంచి ప్రజల మీద తీవ్రమైన పెను భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ సరఫరా నిలిచిపోయిందనే సాకుతో కృత్రిమ సంక్షోభం సృష్టించి కొన్ని గ్యాస్ ఏజెన్సీలు పేదలకు గ్యాస్ బండలు సప్లై చేయకుండా బ్లాకులో పెద్ద పెద్ద హోటల్లు రెస్టారెంట్లకు సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి కొన్ని ప్రైవేటు గ్యాస్ కంపెనీలు భారీ దోపిడీకి పాల్పడుతున్నాయని వెంటనే ఈ దోపిడీని నివారించాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ ఎటువంటి సంక్షోభాలు వచ్చిన భారతదేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత రాకుండా చూసుకుంటానని, దేశ అవసరాలకు సరిపడా పెట్రోల్, గ్యాస్, డీజిల్ నిల్వలు ఉన్నాయని ప్రకటించినప్పటికీ వంటగ్యాస్ కొరత ఏర్పడటం అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. అనవసరమైన యుద్ధాలు చేస్తూ ప్రజల్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారని, ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు వంటగ్యాస్ కొరత ఏర్పడకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ప్రజల భారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు కె.యస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, టి యు సి ఐ వరంగల్ ప్రధాన కార్యదర అర్షం అశోక్, జిల్లా నాయకులు యుగంధర్, ప్రసాద్, వెంకన్న, చంటి, శివ కుమార్, యాకూబ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృ మూర్తి కీ.శే. మంగమ్మ మరణం బాధాకరం



**చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృ మూర్తి మంగమ్మ పది రోజుల క్రితం మరణించడం జరిగింది. కడ్తాల్ పట్టణంలోని వారి నివాసంలో కీర్తిశేషులు మంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అనంతరం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన దాసరి బాచన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని పంజుగుల గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దారమోని గణేష్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు ఖాజా శివ, కృష్ణయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం...



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ ఉప సర్పంచ్ శిలారపు శ్రీనివాస్ తో కలిసి శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి 5 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ప్రజాపాలన లో 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో గ్రామ సమస్యలు ప్రజల భాగస్వామ్యం తో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో , వార్డు సభ్యులు పేర్క రాజమ్మ, పేర్క రాజేందర్, మెట్టు రాజేందర్, కలవేన సతీష్, కాంగ్రెస్ నాయకులు ఎలా బోతారం శంకర్, తాటిపాముల నరసయ్య , కనుకుంట్ల మల్లయ్య, జోగు రాజయ్య , నాగరాజు, అనిల్, నరేష్, జోగు శ్రీనివాస్, జయరాజ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి




**టీఎస్ టీఎస్ మేనేజర్ ప్రదీప్ కుమార్.**

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** నారాయణఖేడ్: మీసేవ కేంద్రాల నిర్వాహకులు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సంగారెడ్డి జిల్లా టీఎస్ టీఎస్ మేనేజర్ ప్రదీప్ కుమార్ సూచించారు. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలోని మీసేవ కేంద్రాలను ఆయన తనిఖీ చేసి నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించడానికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ వ్యవస్థను అమలు చేసిందన్నారు. అందులో భాగంగా పైలెట్ జిల్లాగా సంగారెడ్డిని ఎంపిక చేసిన నేపథ్యంలో ప్రాజెక్టు అమలు విధానం, సాంకేతిక సదుపాయలపై వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్ధారిత ధరలకే సేవలు అందించాలని, ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు తప్పులు లేకుండా నమోదు చేయాలని తెలిపారు. వేసవి ప్రారంభం కావడంతో కేంద్రాల్లో వినియోగదారులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, బెంచిలు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు సయ్యద్ షరీఫ్, కృష్ణ, మనోహర్, అంబాదాస్, అజయ్, వెంకట్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి పిలుపు



**మార్చి 16వ తేదీ చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** ఈనెల 16న అసెంబ్లీ ముట్టడికి మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం 17 వేల రూపాయలు ఇవ్వాలి. నిత్యవసర వస్తువులు అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే విధంగా మధ్యాహ్న భోజన అవసరాల కోసం ప్రభుత్వమే సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజన పథకం గురించి రోజుకు ఒక ప్రకటన చేస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజనంలో ఒకరోజు చాపల కూర అని, మూడు రోజులు రాగిజావ, ఉదయం అల్పాహారం, మూడు రోజులు ఇడ్లీ, పూరి, బోండా, మూడు రోజులు కిచిడి పులిహోర జీరా రైస్ అని రోజుకు ఒక రకంగా స్టేట్మెంట్లు ఇస్తున్నారు. పేపర్ ప్రకటనలకు మాత్రమే సరిపోతున్నాయి, ప్రభుత్వం వచ్చి మూడు ఏళ్లు గడుస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి మార్పులు లేవు అట్టి ప్రకటనలు తప్ప మా ప్రభుత్వం వస్తే పదివేల రూపాయలు మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం పెంచుతామని తెలిపిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయలేదన్నారు. ఒక పూట భోజనంతో ప్రారంభమైన మధ్యాహ్న భోజనంలో పని పెంచి జీతం పెంచకుంటే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆలోచించాలి 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయి. కనీస జీతం ఇవ్వకుండా ప్రభుత్వాలు మారిన కొద్దీ మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు రాగుల జావా అల్పాహారం మధ్యాహ్న భోజనం కోడిగుడ్ల ఉడకపెట్టి ఇవ్వడం ఏ ప్రభుత్వం వచ్చినా మధ్యాహ్న భోజన కార్మికులకు జీతభత్యాలు చెల్లించడంలో విఫలమైతుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని మధ్యాహ్న భోజన కార్మికులు మార్చి 16 తలపెట్టిన చలో అసెంబ్లీ రానున్న రోజుల్లో నిరవధిక సమ్మెకు సైతం సిద్ధం అవుతామన్నారు.

## బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా



**ఆర్థిక సహాయం అందించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం తునికి బండ తాండ గ్రామానికి చెందిన వడ్యావత్ లాలు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది విషాద ఘటన అందరినీ కలచివేసింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ ఈ సందర్భంగా 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణపూర్, గ్రామ మాజీ సర్పంచ్ అంజి నాయక్, ఇస్లావత్ బాలు నాయక్, బాలు, రమేష్, రాజుతుకారాం, ప్రవీణ్, వెంకటేష్, వికీ తదితరులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అపరమేధావి దివ్యమూర్తికి ఉపాధ్యాయరత్న జాతీయ అవార్డు



**అగ్నిధారన్యూస్: ( ఖమ్మం )** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఉపాధ్యాయ రత్న జాతీయ అవార్డు లభించింది. ఈ యొక్క అవార్డును గుగ్గిళ్ళ దివ్యమూర్తి హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో సుప్రీంకోర్టు అడ్వకేట్ ఈడా శేషగిరిరావు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ అవార్డును గుగ్గిళ్ళ దివ్యమూర్తికి సావిత్రిబాయి పూలే మెమోరియల్ ఆర్గనైజేషన్ వారు ప్రకటించారు. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అనేకచోట్ల విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు చెబుతున్నందుకు ఈ అవార్డు ఇస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు. తదనంతరం గుగ్గిళ్ళ దివ్యమూర్తిని ఈడా శేషగిరిరావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని సన్మానం జరగడం సంతోషంగా ఉందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటి వరకు తనకు 69 వార్డులు వచ్చాయని, 125 చోట్ల సన్మానం జరిగిందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త బూర సైదారావు గౌడ్, పెనుబల్లి మండలం తుమ్మలపల్లి సర్పంచ్ బుడ్డయ్య, కుక్కల నాగయ్య గౌడ్, శరత్ గౌడ్, తల్లాడ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న కుటుంబానికి సేవా సమితి అండ



**దశదిన కర్మకు నిత్యావసర సరుకులు అందజేత**

**అగ్నిధార న్యూస్ ,(కరీంనగర్):** కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ పేర్కొన్నారు. కరీంనగర్‌లోని రుక్మాపూర్‌కు చెందిన తాటికొండ రాజేశ్వరి కుమారుడు సాయి కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నేపథ్యంలో, వారి కుటుంబానికి శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. రాజేశ్వరి కిడ్నీ వ్యాధితో అనారోగ్యంగా ఉండగా, కుటుంబానికి ఆధారంగా ఉన్న భర్త వృద్ధాప్యంలో కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో సాయి కిరణ్ దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించేందుకు సమితి సభ్యులు ముందుకు వచ్చారు. శుక్రవారం సేవా సమితి తరఫున సతీష్ బృందం కరీంనగర్‌లోని వారి నివాసానికి వెళ్లి బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాల కోసం సమితి సభ్యులు నెలకు వంద రూపాయల చందా చెల్లిస్తూ చేస్తున్న సహకారం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. కష్టాల్లో ఉన్న వారికి తోడుగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన సమితి సభ్యులందరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష ప్యాడ్ ల పంపిణి

**పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో**




శుక్రవారం పెర్క అవినాష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ స్కేల్ ,పెన్స్ పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ రేపు జరగబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సంవత్సరం మొత్తం చదివిన చదువును పరీక్ష సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల జీవితంలో గొప్ప మలుపు అన్నారు. ఈ సంవత్సరం ఎంత మంది విద్యార్థులకు 500 మార్కులు వచ్చిన వాళ్ళ అందరికీ ఒక్కొక్కరికి 2000/- రూపాయిల బహుమతి అందిస్తాం అని అవినాష్ తెలిపారు . ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సబ్బు రాజకుమారి ,స్కూల్ హెడ్ మాస్టర్ , ఉపాధ్యాయులు విద్యార్థి నాయకులు బాలసాని క్రాంతి లెనిన్, వార్డు సభ్యులు మెట్టు రాజేందర్, పేరుక రాజేందర్, జునువల శ్రీను, కనుకుంట్ల సత్తయ్య సబ్బు సతీష్, తాటిపాముల నర్సయ్య.బైరి సతీష్ పాల్గొనటం జరిగింది

# పట్టణ అభివృద్ధికి ప్రతి కౌన్సిలర్ పనిచేయాలి







ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి టౌన్** శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన, పెద్దపల్లి మున్సిపల్ మొదటి బడ్జెట్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు హాజరయ్యారు. ఈసందర్బంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీకి సంబంధించిన ఆదాయం - ఖర్చుల వివరాలు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు,మౌలిక వసతుల,అభివృద్ధి తాగునీటి సరఫరా పారిశుధ్యం రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. పట్టణ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కౌన్సిలర్లు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ... మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన తర్వాత ఈ సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే కి మున్సిపల్ కమిషనర్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లకు స్వాగతం తెలుపుతూ ప్రసంగించారు. మొదటి సమావేశం సందర్భంగా ఎజెండా లోని మొదటి అంశం 500 రూపాయలకు అంతక్రియలు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం సంతోషకరమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో పారిశుధ్యం తాగునీటి సరఫరా రోడ్ల మరమ్మత్తులు వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను ప్రాధాన్యంగా తీసుకొని అమలు చేస్తామని అన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ కౌన్సిల్ పనిచేస్తుందని అన్నారు. సమావేశాన్ని ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ.. 36 వార్డుల్లో నమ్మకంతో మిమ్మల్ని గెలిపించుకున్న మీ వార్డు ప్రజల కోసం కష్టపడి పనిచేయాలని అన్నారు. ప్రతి కౌన్సిలర్ వారి వార్డు సమస్యలపై దృష్టి సారించాలని వార్డులో ప్రజలకు మౌలిక వసతులతో పాటు త్రాగునీరు,పారిశుద్ధం పై దృష్టి పెట్టి వార్డు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత ప్రతి కౌన్సిలర్ పై ఉందని వారికి అన్ని విధాల సహకరించి వారి మన్ననలు పొందాలని అన్నారు. అలాగే రానున్న వేసవికాలం దృష్ట్యా పట్టణంలో త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా భూగర్భ జలాలు అడుగంటి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ఆకుల వెంకటేష్ కు సూచించారు. నీటి కొరత ఏర్పడినట్లయితే యుద్ధ ప్రాతిపదికన బోర్లు వేయడం,నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసుకోవడం వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు అనంతరం కౌన్సిలర్ గా గెలుపొందిన వారందరినీ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్,గౌరవ కౌన్సిలర్లు,మేనేజర్ లింగయ్య,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, నాగవేణి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలోనే మండుతోంది



**హైదరాబాద్ :** ఈ ఏడాది కాస్త ముందుగానే వేసవి పలకరించింది. మార్చి నెల ఆరంభం నుంచే బాణుడు ప్రతాపం చూపుతున్నాడు. తొలిసారి దేశ వ్యాప్తంగా పలు చోట్ల వడగాల్పులు వీశాయి. ముఖ్యంగా ఉత్తర భారతంలోని గుజరాత్‌లోని సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు చేసుకున్నాయి. సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలలో చాలా చోట్ల, గుజరాత్‌లో కొన్ని చోట్ల వేడి గాల్పులు నెలకొన్నాయి. అటు విదర్భలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల ప్రారంభంలో విదర్భలో వేడి తరంగ పరిస్థితులు నమోదైనప్పటికీ, బుధవారం నాటికి దేశంలోని పశ్చిమ ప్రాంతాలలో మొదటిసారి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు గుర్తించింది. వాతావరణ మార్పుల వల్ల శీతాకాలం ? వేసవి మధ్య వ్యవధి యేటా కుంచించుకుపోతున్నట్లు, దీని పర్యావసానమే వేసవి త్వరగా ఆగమిస్తున్నట్లు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాజస్థాన్ మీదుగా వీచే యాంటీ సైక్లోన్ వేడి గాలులను గుజరాత్ వైపుకు తీసుకువెళుతోంది. దీని వలన ఈ ప్రాంతంపై గాలి తగ్గిపోతుందని స్కైమెట్ వెదర్‌లో క్లైమాట్ అండ్ మెటీరియాలజీ వైస్ ప్రెసిడెంట్ మహేష్ పలావత్ అన్నారు. ఇది యేటా పునరావృతమవుతున్నట్లు ఆయన తెలిపారు. మరోషాకింగ్ విషయం ఏమంటే.. వసంత కాలం కనుమరుగవుతుంది. శీతాకాలం నుంచి వేసవికి మార్పు చాలా త్వరగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవలి సంవత్సరాల్లో ఈ ధోరణి అధికంగా కనిపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గుజరాత్, పశ్చిమ రాజస్థాన్, విదర్భ ప్రాంతాలలో చాలా చోట్ల, మధ్యప్రదేశ్, మరాఠ్వాడ ప్రాంతాలలో కొన్ని చోట్ల, ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రాంతాలలో కొన్ని చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 38 నుంచి 42 డిగ్రీల సెంటిగ్రేట్ పరిధిలో ఉన్నాయి. ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 35 నుంచి 38శీసెంటిగ్రేట్ మధ్య ఉన్నాయి. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పశ్చిమ రాజస్థాన్, తూర్పు రాజస్థాన్, పంజాబ్, గుజరాత్, సౌరాష్ట్ర, కచ్‌లలో చాలా చోట్ల పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5.1 డిగ్రీలకుపైగా ఉన్నాయి. ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కింలలో చాలా చోట్ల, మధ్య మహారాష్ట్ర, తీర కర్ణాటకలో కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3.1 నుంచి 5.0 డిగ్రీల సెంటిగ్రేట్ వరకు గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మార్చిలో ఇటువంటి వేడిగాలులు సాధారణమేనని, దీనిని ముందుగానే అంచనా వేశామని ఎఓఆ డైరెక్టర్ జనరల్ ఎం మోహపాత్ర అన్నారు.గుజరాత్‌లో వేడిగాలులు, తీవ్రమైన వేడిగాలులు కొనసాగే అవకాశం ఉంది. అరుణాచల్ ప్రదేశ్‌లో మార్చి 12 నుంచి14 తేదీలలో, అస్సాం, మేఘాలయలో మార్చి 13 నుంచి 15 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక మైదాన ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరినప్పుడు, పగటి ఉష్ణోగ్రత సాధారణం కంటే 4.5 డిగ్రీలు అధికంగా ఉంటే వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. వేసవి త్వరగా ప్రారంభం కావడం వల్ల దేశ వ్యాప్తంగా విద్యుత్ మౌలిక సదుపాయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ ఏడాది 2024 కంటే తీవ్రంగా ఎండలు ఉండే అవకాశం ఉంది. కేవలం భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకావం ఉందని, దీంతో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.భారత్ చమురు, గ్యాస్ అవసరాలలో 85 శాతం విదేశీ సరఫరాదారులపై ఆధారపడి ఉంది. ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఇంధన దిగుమతులు దెబ్బతినడంతో ప్రస్తుత గ్యాస్ అవసరంలో 25 శాతం కోరత ఏర్పడినట్లు పెట్రోలియం, గ్యాస్ మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

**34 కేంద్రాల్లో ఏర్పాట్లు పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి**

**హాజరుకానున్న విద్యార్థుల సంఖ్య 7,317**



**రాజన్న సిరిసిల్ల :** 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.

**34 కేంద్రాల్లో పరీక్షలు..**

పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాయ్స్) గంభీరావుపేట (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ (బాలికల) గంభీరావుపేట్, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్(బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి(వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్ ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.×

**144 సెక్షన్ అమలు..**

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు. × పర్యవేక్షణకు బృందాలు..పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెం డెంట్లు 34, డిపార్ట్ మెంటల్ అధికారులు 34, సిట్టింగ్ స్క్వాడ్ 34, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు టీంలు, అడిషనల్ డిపార్టుమెంటు ఆఫీసర్స్, స్టేట్ లెవెల్ అబ్జర్వర్స్, కస్టోడియన్ అధికారులను నియమించారు.

**ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**

పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎలాంటి ఒత్తిడి లేకుండా.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

## మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు చేపలు

**హైదరాబాద్ :** మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు చేపలను అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం ద్వారా అనేక మంది విద్యార్థులకు కడుపు నిండుతుంది. ఈ నేపథ్యంలోనే వారికి పౌష్టికాహారాన్ని కూడా అందించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. చేపల వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించవచ్చని, ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని చేపల చెరువుల నుంచి ఉత్పత్తి అయ్యే చేపలను విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందిస్తే అటు మత్యకారులకు ఇటు విద్యార్థులకు మేలు జరుగుతుందని మత్య, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆలోచనగా తెలుస్తోంది. ఇదే అంశాన్ని మంత్రి వాకిటి శ్రీహరి సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టుగా తెలిసింది. ఇప్పటికే విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకంపై సిఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పిల్లలు కడుపునిండా పౌష్టికాహారం తినేలా చూడాలని అధికారులను సిఎం ఆదేశించారు. అయితే, విద్యార్థులకు చికెన్ స్థానంలో చేపలు పెడితే మరింత పోషకాహారం లభిస్తుందని ఈ నేపథ్యంలోనే వారానికోసారి చికెన్ స్థానంలో ఫిష్ అందించాలని సిఎం రేవంత్‌రెడ్డి కూడా నిర్ణయించినట్టుగా తెలిసింది.

## యుద్ధం తెచ్చిన యూరియ కరువు

**హైదరాబాద్ :** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు భారత వ్యవసాయ రంగాన్ని కలవరపెడుతున్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా చమురు సరఫరాలోనే కాకుండా, ఎరువుల తయారీలో కీలకమైన ద్రవరూప సహజ వాయువు సరఫరాలోనూ తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారత్ తన యూరియా ఉత్పత్తికి అవసరమైన ఎల్ఎన్‌జీని ప్రధానంగా ఖతార్ వంటి గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. యుద్ధం కారణంగా ఈ సరఫరా గొలుసు దెబ్బతినడంతో దేశీయంగా యూరియా తయారీ సంక్షోభంలో పడిందిఎరువుల తయారీకి అవసరమైన గ్యాస్ నిల్వలు భారత్ వద్ద ప్రస్తుతం 70 శాతానికి పడిపోయాయి. ఈ ప్రభావంతో ప్రముఖ ఎరువుల సంస్థ ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్స్ ఇప్పటికే తన కొన్ని ప్లాంట్లను తాత్కాలికంగా మూసివేసింది. మరికొన్ని కేంద్రాల్లో ఉత్పత్తిని భారీగా తగ్గించింది. ముడిసరకు కొరత ఇలాగే కొనసాగితే మరిన్ని కంపెనీలు ఇదే బాటలో నడిచే ప్రమాదం ఉంది.భారతదేశం వంటి వ్యవసాయ ఆధారిత దేశంలో వానాకాలం సీజన్‌లో ఎరువులకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. దేశీయంగా ఉత్పత్తి తగ్గితే ఇతర దేశాల నుండి భారీ ధరలకు యూరియాను దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో యూరియా ధరలు పెరగడానికి కారణం కావడమే కాకుండా, ప్రభుత్వం ఇచ్చే ఎరువుల సబ్సిడీలపై అదనపు భారం పడేలా చేస్తుంది. యూరియా కొరత వల్ల సాగు ఖర్చులు పెరిగి, చివరకు నిత్యావసరాల ధరలు పెరిగే (ద్రవ్యోల్బణం) అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పరిశ్రమ వర్గాలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాయి.

## రేవంత్ రెడ్డి బినామీలపై విచారణ చేయాలి

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బినామీ కంపెనీలకు అడ్డగోలుగా కాంట్రాక్టులు కట్టబెడుతున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఘాటైన లేఖ రాశారు. ముఖ్యంగా ఐబూఖీన్ఫ్రాటెక్ అనే కంపెనీ ముఖ్యమంత్రికి బినామీ సంస్థ అని, అది దివాలా తీసిన స్థితిలో ఉన్నప్పటికీ సుమారు రూ. 2,500 కోట్ల విలువైన భారీ కాంట్రాక్టులను దానికి అప్పగించారని కేటీఆర్ ఆరోపించారు. సాగునీరు, తాగునీరు, యంగ్ ఇండియా స్కూల్స్ , రోడ్డు నిర్మాణ పనుల్లో ఈ అక్రమాలు జరిగాయని ఆయన లేఖలో పేర్కొన్నారు.ముఖ్యమంత్రి తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఐబూఖీ కంపెనీపై ఉన్న కేసుల సాక్ష్యాధారాలను మాయం చేయిస్తున్నారని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. సేకరించిన సాక్ష్యాధారాలు పోయాయని ప్రభుత్వ అధికారులు కోర్టులో చెప్పడం దారుణమని, ఇది అధికారులపై ముఖ్యమంత్రి చేస్తున్న ఒత్తిడికి నిదర్శనమని మండిపడ్డారు. రాష్ట్ర విచారణ సంస్థలు, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయిందని, విచారణ సజావుగా సాగకుండా ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. నేషనల్ లా ట్రిబ్యునల్ విచారణలో కూడా రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారని, ఇప్పటికే ఈ వ్యవహారంలో నిజాలు నిగ్గుతేల్చాలని సుప్రీంకోర్టు సూచించినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆరోపించారు. నిష్పాక్షిక విచారణ జరగాలంటే కేంద్ర సంస్థలైన సీబీఐ , ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ , సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ రంగంలోకి దిగాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఆర్థిక అక్రమాలే కాకుండా, వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న తీరుపై సమగ్ర దర్యాప్తు అవసరమని కోరారు. అమిత్ షాతో పాటు ఈ లేఖ ప్రతులను కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, పీయూష్ గోయల్, మరియు అర్జున్ రామ్ మేఘ్వాల్లకు కూడా కేటీఆర్ పంపించారు. బినామీ కంపెనీల ద్వారా రాష్ట్ర ఖజానాను లూటీ చేస్తున్నారని, కార్పొరేట్ గవర్నెన్స్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆయన ఫిర్యాదు చేశారు. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి వర్సెస్ కేటీఆర్ పోరును జాతీయ స్థాయికి తీసుకెళ్లినట్లయింది.

## ఉస్తాద్ భగత్ సింగ్కు లైన్ క్లియర్

**హైదరాబాద్ :** పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ టికెట్ ధరల పెంపునకు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. సినిమా టికెట్ ధరల పెంపుపై రీసెంట్గా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. సినిమా టికెట్ ధరలు పెంచాలంటే రిలీజ్కు 90 రోజుల ముందే ప్రభుత్వం జీవో జారీ చేయాలంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను నిలిపేసింది.తెలంగాణ హైకోర్టు ఆదేశాల ప్రకారం కొత్త సినిమాలకు టికెట్ ధరల పెంచాలంటే ప్రభుత్వం 90 రోజుల ముందే జీవో జారీ చేయాల్సి ఉంటుంది. దీంతో ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం... ప్రస్తుతానికి టికెట్ ధరల పెంపుపై ఎప్పుడూ అనుసరిస్తున్న విధానాన్నే కంటిన్యూ చేయాలని సూచించింది. దీంతో త్వరలో రిలీజ్ కాబోయే కొత్త చిత్రాలకు బిగ్ రిలీఫ్ దక్కింది. ప్రీమియర్ షోలకు అనుమతి దగ్గర నుంచి టికెట్ ధరలు పెంచుకునే వెసులుబాటు కలుగుతుంది.సుప్రీంకోర్టు ఆదేశాలతో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ టికెట్ ధరల పెంపునకు లైన్ క్లియర్ అయ్యింది. నిజానికి ఈ మూవీ నిర్మించిన మైత్రీ మూవీ మేకర్సే సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నెల 19న మూవీ రిలీజ్ కానుండగా విడుదలకు కొద్ది రోజుల ముందు టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. ప్రీమియర్ షోలకు కూడా అనుమతి ఇవ్వొచ్చు. అటు, ఏపీలోనూ టికెట్ ధరలు పెరిగే ఛాన్స్ ఉంది. రిలీజ్కు 2 రోజుల ముందే జీవో వచ్చే ఛాన్స్ ఉంది. సంక్రాంతి సందర్భంగా టికెట్ ధరలు పెంచుతూ రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి మెమో ఇష్యూ చేశారు. దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. టికెట్ ధరలు పెంచకూడదని స్పష్టమైన ఆదేశాలున్నా... 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీకి ఎలా అనుమతించారని ప్రశ్నించింది. ప్రభాస్ 'ది రాజా సాబ్' సినిమాకు ఒకే రోజు టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ మెమో జారీ చేస్తే ఈ విషయాన్ని కోర్టు దృష్టికి ఎందుకు తీసుకు రాలేదని నిలదీసింది.టికెట్ ధరలు పెంచొద్దంటూ హైకోర్టు ఉత్తర్వులు వెలువరించినా పబ్లిక్ డొమైన్లో ధరల పెంపు మెమో పెట్టడంపై కోర్టు ధిక్కరణగా పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలిపింది. ఇకపై మూవీ టికెట్ ధరల పెంపు నిర్ణయాన్ని రిలీజ్కు 90 రోజుల ముందే వెల్లడించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలపై మైత్రీ మూవీ మేకర్స్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా స్టే విధించింది.

## మాజీ డీజీపీ హెచ్ జే దొర కన్నుమూత

**హైదరాబాద్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్ జే దొర కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. శుక్రవారం ఉదయం డయాలసిస్ చేయించుకునేందుకు నిమ్స్ కు వెళ్లారు. తిరిగి ఇంటికి వెళ్లిన తర్వాత ప్రమాదవశాత్తు బాత్రూమ్లో పడిపోయినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు మళ్లీ ఆయన్ను నిమ్స్కు తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో 1943లో హెచ్ దొర జన్మించారు. 1965 ఐపీఎస్ బ్యాచ్ ఏపీ క్యాడర్కు చెందిన అధికారి. వివిధ హోదాల్లో పని చేసిన ఆయన.. 1996లో డీజీపీగా పదోన్నతి పొందారు. 2002లో సీఐఎస్ఎఫ్ డీజీగా డిప్యుటేషన్పై వెళ్లారు. పదవీ విరమణ చేసిన తర్వాత కూడా కేంద్ర విజిలెన్స్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.

## బిజినెస్

### 3.21 శాతానికి పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణం



దేశ రిటైల్ ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలకు సంబంధించి వినియోగదారుల ధరల ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం(సీపీఐ) 3.21 శాతానికి చేరుకుంది.దీనికి ప్రధానంగా అంతర్జాతీయంగా వాణిజ్య, భౌగోళిక రాజకీయ పరిణామాల ప్రభావంతో పాటు కీలక ఆహారపదార్థాలు, దుస్తులు, వినియోగ వస్తువుల ధరలు పెరగడమే కారణం. ఈ మేరకు కేంద్ర గణాంక కార్యాలయం(ఎన్ఎస్ఓ) గురువారం డేటాను విడుదల చేసింది. కొత్త 2024 బేస్ ఇయర్ సిరీస్ ప్రకారం.. జనవరిలో 2.75 శాతంగా నమోదైన రిటైల్ ద్రవ్యోల్బణం, గత నెలలో 47 బేసిస్ పాయింట్లు పెరిగింది. అయితే, ఇప్పటికీ సీపీఐ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) 4 శాతం లక్ష్యం కంటే తక్కువగానే ఉంది. ఎన్ఎస్ఓ డేటా ప్రకారం, ముఖ్యంగా రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగేందుకు ఆహార పదార్థాల, బంగారం, వెండి లాంటి విలువైన లోహాల ధరలు పెరగడం, ఇదే సమయంలో మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు పుంజుకోవడం వంటి అంశాలు ప్రభావితం చేశాయి. ఫిబ్రవరిలో కూరగాయలు, తృణ ధాన్యాల ధరలు పెరగడంతో ఆహార ద్రవ్యోల్బణం 3.75 శాతానికి చేరింది. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరాల్లో ధరల ఒత్తిళ్లు కొంచెం ఎక్కువగా ఉండటంతో పట్టణ ద్రవ్యోల్బణం 3.32 శాతంగా, గ్రామీణ ద్రవ్యోల్బణం 3.07 శాతంగా నమోదైంది.

### ఆగని స్టాక్ మార్కెట్ల నష్టాలు



భారతీయ ఈక్విటీ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి. పెరుగుతున్న చమురు ధరలు, బలహీన గ్లోబల్ మార్కెట్లు, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు కొనసాగుతుండటంతో ఈక్విటీలపై ఒత్తిడి పెరిగింది.ఫలితంగా గురువారం మరోసారి బెంచ్‌మార్క్ సూచీలు అధిక నష్టాలను చూశాయి. ప్రధానంగా మధ్యప్రాచ్యంలో యూఎస్-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ముదురుతుండటం వల్ల ముడి చమురు ధరలు మళ్లీ 100 డాలర్లకు చేరాయి. ఇది గ్లోబల్ ఇన్వెస్టర్లతో మన మదుపర్ల సెంటిమెంట్‌ను కూడా బలహీనపరిచింది. క్రూడ్ ధరల ప్రభావం మనదేశంపై ఎక్కువగా ఉంటుంది. ఇది ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను పెంచుతాయని, కరెంట్ ఖాతా లోటును పెంచుతాయనే ఆందోళనలు నెలకొన్నాయి. దీంతో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 829.29 పాయింట్లు క్షీణించి 76,034కు, నిఫ్టీ 227.70 పాయింట్లు నష్టపోయి 23,639 వద్ద ముగిశాయి. కీలక ఆటో, బ్యాంకింగ్, కేపిటల్ గూడ్స్ రంగాలలో అనేక కీలక కంపెనీల స్టాక్‌లలో అమ్మకాలు కనిపించాయి. దీనివల్ల ఇన్వెస్టర్లు ఒక్కరోజే రూ. 5.63 లక్షల కోట్లు నష్టపోయారు. బీఎస్ఈ మార్కెట్ క్యాప్ రూ. 436.27 లక్షల కోట్లకు చేరుకుంది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 92.22 వద్ద ఉంది.

## ఫుడ్ డెలివరీలపై తీవ్ర ప్రభావం

# చూపుతున్న ఎల్‌పీజీ సంక్షోభం



పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల ప్రభావం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటికే రెస్టారెంట్లు, చిన్న చిన్న హోటళ్లు ఎల్‌పీజీ గ్యాస్ కొరత వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి.ఈ పరిస్థితి కొన్ని రంగాలలో ధరలు పెరుగుదల, తక్కువ ఉత్పత్తి లాంటి ఆందోళనలను రేకెత్తిస్తోంది. అయితే, ఈ సంక్షోభం ఫుడ్ డెలివరీ రంగంపైనా ఎక్కువగా ఉందని, పూర్తిగా ఈ రంగం కార్యకలాపాలు దెబ్బతినేల ఉన్నాయని గిగ్ వర్కర్స్ యూనియన్ చెబుతోంది. దీనికి సంబంధించి గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ సర్వీస్ వర్కర్స్ యూనియన్ (జీఐపీఎస్‌డబ్ల్యూయూ) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఎల్‌పీజీ గ్యాస్ కొరత ఎక్కువ సమస్యను సృష్టించింది. దీనివల్ల డెలివరీ ఏజెంట్లకు పనుల్లేవని పేర్కొంది. రెస్టారెంట్లు, ధాబాలు, క్లౌడ్ కిచెన్‌లు, క్యాటరింగ్ సేవలు, స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులు తమ దుకాణాలను మూసేయాల్సి వచ్చింది. ఇప్పటికే జొమాటో, స్విగ్గీ లాంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఆర్డర్లు 50-60 శాతం క్షీణించాయి. డెలివరీ ఏజెంట్ల నుంచి తమకు పెద్ద ఎత్తున ఎంక్వైరీలు వస్తున్నాయి. రోజుకు 30 డెలివరీలు చేసే ఉద్యోగులు కూడా ఇప్పుడు 5-10 మాత్రమే చేస్తున్నారు. డెలివరీలు తగ్గిపోవడం వల్ల కంపెనీలు కూడా ఏజెంట్ల ఐడీలను ఇన్-యాక్టివ్ చేసే ప్రమాదం ఉంది. దీని పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని యూనియన్ తెలిపింది. గిగ్ కార్మికులకు స్థిరమైన వేతనాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు లేవని, సరఫరా షాక్‌లు, ఆర్థిక అంతరాయాల సమయంలో వారు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి అత్యవసర జోక్యం కోరుతూ కేంద్ర కార్మిక శాఖకు లేక రాశామని యూనియన్ పేర్కొంది. అందులో ప్రధానంగా ఆహార వ్యాపారాలకు 24 గంటల ఎల్‌పీజీసీ సరఫరా, జొమాటో, స్విగ్గీ, ఇతర ప్లాట్‌ఫారమ్‌లు డెలివరీ ఏజెంట్లకు రూ. 10,000 తక్షణ పరిహారం చెల్లించాలని, వారి ఐడీలపై 3 నెలల మారటోరియం, రోజువారీ ప్రోత్సాహకాలు, సామాజిక భద్రత కోడ్-2020 కింద పూర్తి గిగ్ వర్కర్ కవరేజ్ ఇవ్వాలని డిమాండ్ చేసింది.

# రూ.49,999 కే టీవీఎస్ ఎలక్ట్రిక్ స్కూటర్




టీవీఎస్ మోటార్ కంపెనీ తన సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ టీవీఎస్ ఆర్బిటర్ ద్వారా భారత ఈవీ మార్కెట్లో సరికొత్త విప్లవానికి తెరలేపింది. పెట్రోల్ ధరల భారం పెరుగుతున్న తరుణంలో, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా బ్యాటరీ-యాజ్-ఏ-సర్వీస్ అనే వినూత్నమైన సబ్‌స్క్రిప్షన్ మోడల్‌ను ప్రవేశపెట్టింది. దీనివల్ల వినియోగదారులు స్కూటర్ కొనేటప్పుడు బ్యాటరీ ధరను చెల్లించాల్సిన అవసరం లేదు. ఫలితంగా, టీవీఎస్ ఆర్బిటర్ వీ1 బేస్ వేరియంట్‌ను కేవలం ?49,999 (ఎక్స్‌షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధరకే సొంతం చేసుకోవచ్చు. ఒకవేళ మీరు బ్యాటరీని కూడా కొనుగోలు చేయాలనుకుంటే, ఈ స్కూటర్ ధర ?84,500 గా ఉంటుంది. ఈ స్కీమ్ కింద బ్యాటరీ కోసం నెలకు కేవలం రూ. 862 నుండి ప్రారంభమయ్యే అద్దె ప్లాన్లను కంపెనీ ఆఫర్ చేస్తోంది. దీనివల్ల స్కూటర్ కొనుగోలు చేసేటప్పుడు అయ్యే ప్రారంభ పెట్టుబడి గణనీయంగా తగ్గుతుంది. సాంకేతిక వివరాల్లోకి వెళితే, టీవీఎస్ ఆర్బిటర్ ప్రధానంగా రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంది. ఆర్బిటర్ వీ1 మోడల్ 1.8 ఎచిప్త్ర బ్యాటరీతో వస్తుంది. ఇది ఒకసారి ఛార్జ్ చేస్తే 86 కిలోమీటర్ల (ఎఆఅ) రేంజ్ ఇస్తుంది. ఇక ప్రీమియం మోడల్ అయిన ఆర్బిటర్ వీ2 ధరను కంపెనీ 99,900 గా నిర్ణయించింది. ఇందులో అమర్చిన 3.1 ఎచిప్త్ర భారీ బ్యాటరీ ద్వారా ఏకంగా 158 కిలోమీటర్ల మేర ప్రయాణించవచ్చు. ఈ రెండు స్కూటర్లలోనూ 34 లీటర్ల విశాలమైన 'అండర్ సీట్ స్టోరేజీ' ఉంది, ఇది రెండు హెల్మెట్లు పెట్టుకోవడానికి వీలుగా డిజైన్ చేయబడింది. అదనంగా, ఈ స్కూటర్లకు 5 ఏళ్లు లేదా 70,000 కిలోమీటర్ల వరకు బ్యాటరీ వారంటీని కంపెనీ అందిస్తోంది. వినియోగదారులకు బ్యాటరీ లైఫ్, అలాగే నిర్వహణపై పూర్తి భరోసాను ఇస్తుంది. ఈ స్కూటర్ కేవలం బడ్జెట్ ధరకే పరిమితం కాకుండా, అత్యున్నత సాంకేతిక ఫీచర్లతో నిండి ఉంది. ఇందులో 5.5 అంగుళాల ఎల్‌సీడీ క్లస్టర్ ఉంది. ఇది స్మార్ట్‌కనెక్ట్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీని అందిస్తుంది. దీని ద్వారా కాల్, ఎస్సెమ్మెస్ అలర్ట్‌లు, టర్న్ బై టర్న్ నావిగేషన్ వంటి సదుపాయాలను రైడర్ పొందవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా, టీవీఎస్ ఇందులో వాట్సప్ ద్వారా పేరెంట్ కంట్రోల్ అనే ప్రత్యేక ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. దీని ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లలు స్కూటర్ నడిపేటప్పుడు వారి ప్రయాణాన్ని పర్యవేక్షించవచ్చు. హిల్ హోల్డ్ అసిస్ట్, క్రూయిజ్ కంట్రోల్, రివర్స్ పార్క్ అసిస్ట్ వంటి ఫీచర్లు నగర ట్రాఫిక్‌లో ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తాయి.

## స్పోర్ట్స్

## ఎస్ఆర్‌హెచ్ తుది జట్టు ఇదే..!

# రూ. 8 కోట్ల ఆటగాడికి నో ఛాన్స్



క్రికెట్ అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్న ఐపీఎల్-2026 సీజన్ మార్చి 28 నుంచి ప్రారంభం కానుంది. బీసీసీఐ తొలి విడతగా కేవలం 20 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను మాత్రమే రిలీజ్ చేసింది. తొలి మ్యాచ్‌లో చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు అమీతుమీ తెల్చుకోనున్నాయి. ఈ నేపథ్యంలో తొలి మ్యాచ్ కోసం ఎస్ఆర్‌హెచ్ ప్లేయింగ్ ఎలెవన్‌ను భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా ఎంపిక చేశాడు. అతడు ఎంపిక చేసిన తుది జట్టు అందరిని ఆశ్చర్యపరుస్తోంది. గత సీజన్ మాదిరిగానే ఓపెనర్లగా అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లను అతడు ఎంపిక చేశాడు. అదేవిధంగా మూడో స్థానంలో పాకెట్ డైనమెట్ ఇషాన్ కిషన్‌కు అవకాశమిచ్చాడు. ఆ తర్వాత వరుసగా నాలుగు ఐదు స్థానాల్లో క్లాసెన్,నితీష్ కుమార్ రెడ్డిలకు ఛాన్స్ ఇచ్చాడు. అయితే ఐపీఎల్ వేలంలో భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసిన ఎస్ఆర్‌హెచ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌కు ప్రధాన ఆల్‌రౌండర్‌గా చోప్రా చోటు కల్పించాడు. ఏడో స్థానంలో అనికేత్ వర్మను ఫినిషర్‌గా అతడు తీసుకున్నాడు. కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడని చోప్రా అంచనా వేశాడు. పేస్ బౌలింగ్ విభాగంలో కమ్మిన్స్‌తో పాటు జయదేవ్ ఉనద్కత్ ,శివమ్ మావిలకు చోటు దక్కింది. ఇక స్పిన్నర్‌గా జీషన్ అన్సారీని అతడు ఎంపిక చేశాడు. అయితే రూ.8 కోట్లతో ఎస్ఆర్‌హెచ్ రిటైన్ చేసుకున్న హర్షల్ పటేల్‌ను ఆకాష్ చోప్రా పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

ఆకాష్ చోప్రా ఎంపిక చేసిన ఎస్ఆర్‌హెచ్ తుది జట్టు ఇదే

అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, లియామ్ లివింగ్‌స్టోన్, అనికేత్ వర్మ, పాట్ కమిన్స్, జీషన్ అన్సారీ, జయదేవ్ ఉనద్కత్, శివమ్ మావి

### 'ధోని, రుతురాజ్ కాదు.. అతడే సీఎస్‌కే బ్యాక్ బోన్'





టీ20 వరల్డ్‌కప్-2026లో సంచలన ప్రదర్శన కనబరిచిన టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్.. ఇప్పుడు ఐపీఎల్‌లో సత్తాచాటేందుకు సిద్ధమవుతున్నాడు. తన అరంగేట్రం నుంచి గత సీజన్ వరకు రాజస్తాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహించిన సంజూ, ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడనున్నాడు. ఐపీఎల్-2026 సీజన్‌కు ముందు సీఎస్‌కే ఫ్రాంచైజీ సంజూను రాజస్తాన్ నుంచి ట్రేడ్ చేసుకుంది. అందుకోసం చెన్నై ఏకంగా స్టార్ ప్లేయర్లు రవీంద్ర జడేజా, సామ్ కుర్రాన్‌లను వదులుకుంది. ఈ నేపథ్యంలో శాంసన్‌పై భారత మాజీ క్రికెటర్ సుబ్రహ్మణ్యం బద్రీనాథ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. శాంసన్ రాకతో సీఎస్‌కేలో మరో కొత్త శకం మొదలవుతుందని అతడు అభిప్రాయపడ్డాడు. "సీఎస్‌కే ఒక పెద్ద ఫ్రాంచైజీ. ఇప్పటికే ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు రాజస్తాన్ నుంచి ట్రేడ్ చేసుకున్న సంజూ శాంసన్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సీఎస్‌కేలో ఇక శాంసన్ శకం మొదలు కానుంది. అతడు ఆ జట్టుకు వెన్నెముకలా మారబోతున్నాడు. దీర్ఘకాలిక ప్రణాళికలలో భాగంగా సంజూను సీఎస్‌కే జట్టులోకి తీసుకుంది. అతడు భవిష్యత్తులో కెప్టెన్ అయ్యే అవకాశముంది. అయితే అందుకు ఇంకా చాలా సమయం ఉందని" బద్రీనాథ్ తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నాడు. కాగా ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ మార్చి 28 నుంచి ప్రారంభం కానుంది. సీఎస్‌కే తమ తొలి మ్యాచ్‌లో మార్చి 29న గౌహతి వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో తలపడనుంది. చెన్నై కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ వ్యవహరించనున్నాడు.

### భారత్‌లో క్రికెట్ ఒక భావోద్వేగం.. వరల్డ్‌కప్ విజయం మీ అందరిది..!




టీ20 సంచలనంగా భారత జట్టులో పాతుకుపోయిన సూర్యకుమార్ యాదవ్ సారథిగానూ హిట్టయ్యాడు. పొట్టి క్రికెట్‌లో భారత్‌ను తిరుగులేని శక్తిగా మార్చిన సూర్య.. సొంతగడ్డపై భారత్‌కు పొట్టి ప్రపంచకప్ అందించిన తొలి కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు. ప్రపంచకప్ గెలిచిన తర్వాత మైదానంలో భారత ఆటగాళ్లు కొందరు తమ ప్రియురాళ్లతో సంబురాలు చేసుకోవడంపై దుమారం రేగుతున్న వేళ.. ఈ విజయంలో అభిమానులకూ భాగముందని చెబుతున్నాడు సూర్య. నరేంద్ర మోడీ స్టేడియంలో మార్చి 8న న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత జట్టు వరుసగా రెండోసారి పొట్టి కప్‌ను ఒడిసిపట్టింది. మరే ఆతిథ్య జట్టుకు సాధ్యమవ్వని విధంగా.. సొంతగడ్డపై పొట్టి వరల్డ్‌కప్‌ను పట్టేసింది. సారథిగా దేశానికి వరల్డ్‌కప్ అందించిన సూర్యకుమార్ యాదవ్ దిగ్గజాల సరసన చేరాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ట్రోఫీని నిలబెట్టుకున్న మొదటి జట్టుగా టీమిండియా గుర్తింపు సాధించడంలో కీలకమైన ఈ మిస్టర్ 360 ప్లేయర్.. వరల్డ్‌కప్ విజయం అందరిదీ అంటున్నాడు. 'ప్రియమైన భారత జట్టు అభిమానులరా.. మొదటగా మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. మీ మద్దతు, ఆశీర్వాదం వల్లనే మేము ఇక్కడ ఉన్నాం. ఈ వరల్డ్‌కప్ ట్రోఫీ యావత్ దేశానికి చెందుతుంది. మేము గెలిచినా.. ఇది మా ఒక్కరి విజయమే కాదు. వరల్డ్‌కప్ గెలవాలనేది మనదేశంలో బ్యాట్ పట్టుకున్న ప్రతి చిన్నారి కల. స్టేడియానికి భారీగా తరలివచ్చే అభిమానులకు ఈ ట్రోఫీ చెందుతుంది. ఇంటివద్ద నుంచి మాకు మద్దతు తెలిపిన లక్షలాదిమందికి ఈ ట్రోఫీ విజయంలో భాగముంది. మీ ప్రార్థనలు, అంతులేని ప్రేమ మాకు వరల్డ్‌కప్ ట్రోఫీని గెలిచేందుకు అవసరమైన బలాన్నిచ్చాయి. భారత్‌లో క్రికెట్ కేవలం ఆటే కాదు. అది ఒక భావోద్వేగం. అందుకే.. ఈ విజయం మీ అందరిది' అని సూర్యకుమార్ భావోద్వేగంతో కూడిన పోస్ట్ పెట్టాడు.




## మళ్ళీ సైన్స్ ఫిక్షన్ ప్రపంచంలోకి స్పీల్‌బర్గ్..

హాలీవుడ్ లెజెండరీ దర్శకుడు స్టీవెన్ స్పీల్‌బర్గ్ 79 ఏళ్ల వయసులో కూడా తనదైన మార్కు సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌తో అందరిని షాక్‌కి గురిచేస్తున్నాడు. ఆయ న దర్శకత్వంలో రాబోతున్న చిత్రం “డిస్క్లోజర్ డే” ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ట్రైలర్ గురువారం విడుదలై ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ‘ఈటీ’, ‘క్లోజ్ ఎన్‌కౌంటర్స్ ఆఫ్ ది థర్డ్ కైండ్’, ‘ఏఐ’ వంటి ఆల్-టైమ్ క్లాసిక్స్ తర్వాత స్పీల్‌బర్గ్ మళ్లీ ఏలియన్స్ నేపథ్యమున్న కథను ఎంచుకోవడం విశేషం. ఈ చిత్రంలో ఎమిలీ బ్లంట్ వాతావరణంకి సంబంధించిన విషయాలను చెప్పే రిపోర్టర్‌గా నటిస్తుండగా, ప్రభుత్వం రహస్యంగా దాచిన గ్రహాంతరవాసుల నిజాలను ప్రపంచానికి వెల్లడించే క్రమంలో ఎదురయ్యే ఉత్కంఠభరిత పరిణామాలను ఈ సినిమా చూపించనుంది. ముఖ్యంగా ట్రైలర్‌లో లైవ్ బ్రాడ్‌కాస్టింగ్ సమయంలో ఎమిలీ బ్లంట్ అదృశ్య శక్తుల ప్రభావానికి గురయ్యే సన్నివేశాలు హారర్ మరియు థ్రిల్లింగ్ అనుభూతిని కలిగిస్తున్నాయి.



## ‘కాలరే ఎత్తరా’.. అంటున్న ‘ఉస్తాద్ భగత్ సింగ్’

‘గబ్బర్ సింగ్’ వంటి సంచలన విజయం తర్వాత పవర్ స్టార్ పవన్ కల్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో వస్తున్న ‘ఉస్తాద్ భగత్ సింగ్’ సినిమాపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు ఇందులో నుంచి విడుదలైన ప్రతి పాట, టీజర్ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకున్నాయి. ఆ ఉత్సాహాన్ని మరింత పెంచుతూ తాజాగా చిత్రబృందం మూడో గీతం ‘కాలరే ఎత్తరా’ను విడుదల చేసింది. ఈ పాట విడుదలతో సినిమాపై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. భారీ స్థాయిలో రూపొందించిన ఈ పాటలో భారీ సెట్‌లు, కట్టిపడేసే విజువల్స్, అద్భుతమైన ఎనర్జీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పవన్ కల్యాణ్ తన ప్రత్యేకమైన స్టైల్, ఎనర్జీ, డ్యాన్స్ స్టెప్పులతో తెరపై వెలుగులు నింపారు. కాగా.. ‘ఉస్తాద్ భగత్ సింగ్’ ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యూ/ఏ సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. మార్చి 14వ తేదీన ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేయనుంది చిత్రబృందం. అనంతరం మార్చి 15వ తేదీన భారీ ప్రీ-రిలీజ్ వేడుకను నిర్వహించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మూవీ మార్చి 19వ తేదీన థియేటర్లలో అడుగుపెట్టనుంది.



## యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ‘యూత్’

కెన్ కరునాస్, అనిష్మ అనిల్ కుమార్, దేవదర్శిని చేతన్, సూరజ్ వెంజరముడు, ప్రియాన్ని యాదవ్, మీనాక్షి దినేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ మూవీ ‘యూత్’. ఈ చిత్రాన్ని ఇదే పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు హౌస్ ఫుల్ వినీత్, సందీప్. ఈ చిత్రానికి కెన్ కరునాస్ అండ్ గ్యాంగ్ దర్శకత్వం వహించారు. త్వరలోనే ‘యూత్’ మూవీ తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ సందర్భంగా తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను హీరో కిరణ్ అబ్బవరం లాంచ్ చేశారు. అనంతరం టీమ్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. మలయాళ బ్లాక్ బస్టర్ ప్రేమలు తెలుగులోనూ ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇలాంటి తరహా కంటెంట్ తోనే వచ్చిన లిటిల్ హార్ట్స్ కూడా పెద్ద సక్సెస్ దక్కించుకుంది. ఇప్పుడు తెలుగు ఆడియెన్స్‌కు కావాల్సిన యూత్ ఫుల్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ జానర్‌లో వస్తున్న “యూత్” సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ తోనే అలాంటి వైబ్స్ క్రియేట్ చేస్తోంది.



## డెకాయిట్‌పై ఎక్స్‌పెక్టేషన్స్ పెంచేసిన హీరో కామెంట్స్

బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో అలరిస్తున్న హీరో అడివి శేష్ ఇప్పుడు కొత్త అవతార్‌లో డెకాయిట్’తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో శేష్ తొలి సారిగా మాస్, రగ్గ్‌డ్ పాత్రలో కనిపించనున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంతో షానియల్ డియో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ మూవీ ఏప్రిల్ 10న రాబోతున్నది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రాగా.. షూటింగ్ పూర్తి చేసుకన్న సదర్భంగా సినిమా విశేషాలు పంచుకున్నాడు అడివి శేష్. ’డెకాయిట్ ఒక కొత్త జోనర్‌లో చేసిన సినిమా.







## ఓటీటీలో భారత్-పాక్ యుద్ధ సినిమా.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే

బాలీవుడ్ హిట్ ఫ్రాంఛైజీ చిత్రం బోర్డర్-2 ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. సన్నీ డియోల్ కీలక పాత్రలో నటించిన ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా థియేటర్లలోకి వచ్చింది. 1997లో రిలీజై భారీ హిట్ అందుకున్న బోర్డర్ చిత్రానికి సీక్వెల్ తెరకెక్కించారు. ఇందులో వరుణ్ ధావన్, దిల్జీత్ దొసాంజ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఈ మూవీని అనురాగ్ సింగ్ దర్శకత్వం వహించారు. 1971 ఇండో-పాక్ యుద్ధం తీవ్రతను, భారత సాయుధ దళాల వీరత్వాన్ని ఈ సినిమా చూపిస్తుంది. అందరిలో దేశభక్తిని రగిల్చేలా ఈ చిత్రం ఉంటుంది. బోర్డర్ 2 మూవీ మార్చి 20 నుంచి నెట్‌ఫ్లిక్స్ (చీవ్‌టశ్రీఱఞ) వేదికగా స్ట్రీమింగ్ కానుంది. అయితే, హిందీ వర్షన్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. సుమారు రూ. 275 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ. 485 కోట్లకు పైగానే వసూలు చేసినట్లు తెలుస్తోంది. బోర్డర్ ఫ్రాంచైజీని కొనసాగిస్తూ మరో చిత్రాన్ని కూడా మేకర్స్ ప్రకటించారు. పార్ట్-1 మాదిరే ‘బోర్డర్ 2’ కూడా దేశభక్తిని పెంచేలా ఉంటుంది. భారత్‌ను దొంగదెబ్బ కొట్టేందుకు పాకిస్థాన్ 1971లో ఎలాంటి కుట్రలు చేసిందో ఈ చిత్రంలో చూడొచ్చు. భారత్‌పై భూ, జల, వాయు మార్గాల ద్వారా కశ్మీర్, పంజాబ్, గుజరాత్ సరిహద్దుల ద్వారా భారీ దాడులకు దిగుతుంది. అయితే, భారత ప్రభుత్వం దీనిని ముందే గ్రహించి సైనికులను యుద్ధ రంగంలోకి దింపుతుంది. పాక్ సైన్యాన్ని ఎలా మట్టికరిపించారో ఇందులో చూపించారు.

## మరోసారి అందాలతో ఎటాక్

మోస్ట్ బ్యూటిఫుల్ నటి సాక్షి అగర్వాల్ గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేకపోవచ్చు. ఈమె ఎక్కువ శాతం తమిళ సినిమాల్లో నటించింది. ఆ తర్వాత కన్నడ, మలయాళ చిత్రాల్లో నటించింది. 2013లో వచ్చిన రాజా రాణి చిత్రంతో ఈ ముద్దుగుమ్మ వెండితెరకు పరిచయం అయింది. అంతకుముందు పలు టీవీ షోలలో పార్టిసిపేట్ చేసి బుల్లితెర అభిమానులను బాగానే సంపాదించుకుంది. ఈమె ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి చాలా సంవత్సరాలు అవుతున్నా చాలా తక్కువ సినిమాల్లోనే నటించింది. ఈ బ్యూటీ సినిమాల సంఖ్య తక్కువగా ఉన్నా అభిమానులను మాత్రం బాగానే సంపాదించుకుంది. సాక్షి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన ఫోటోలను పోస్ట్ చేస్తూ రోజురోజుకు తన ఫాలోవర్స్ సంఖ్యను పెంచుకుంటూ వస్తుంది. ఈ బ్యూటీ ఇప్పటికీ అనేకసార్లు తన సోషల్ మీడియా అకౌంట్లో హాట్ ఫోటోలను పోస్ట్ చేసిన సందర్భాలు ఉన్నాయి. అందులో చాలా వరకు వైరల్ కూడా అయ్యాయి. దానితో ఈమెకు ఓ స్టార్ హీరోయిన్ రేంజ్లో ఫాలోవర్స్ ఏర్పడ్డారు. తాజాగా ఈ బ్యూటిఫుల్ నటి తన ‘ఇన్ స్టా’లో కొన్ని హాట్ లుక్లో ఉన్న ఫోటోలను పోస్ట్ చేసింది. సాక్షి అగర్వాల్ తాజాగా ఉల్లిపొరలాంటి లైట్ బ్లూ కలర్ శారీని కట్టుకొని, గోల్డ్ కలర్ స్లీవ్ లెస్ బ్లౌజ్ను ధరించి తన బ్యాక్ అందాలు ఫోకస్ అయ్యేలా ఉన్న ఫోటోలను తన ఇన్ స్టా అకౌంట్లో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలలో ఈ ముద్దుగుమ్మ ఎక్సలెంట్ గా ఉండడంతో ప్రస్తుతం ఈ నటికి సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలకు అనేకమంది బ్యూటిఫుల్, ఆసమ్, లవ్, ఫైర్ ఎమోజీలను కామెంట్లుగా పెడుతున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com